


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 15 సెప్టెంబర్ 2025 10 పేజీలు


# కీలక శాఖల్లో కీచక అధికారులు..!

- జిల్లాలో మహిళా ఉద్యోగులపై పెరుగుతున్న లైంగిక వేధింపులు
- పని ప్రదేశాల్లో వారికి భద్రత కరువు



సూర్య జగిత్యాల ప్రతినిధి

జిల్లాలోని పలు కీలక ప్రభుత్వ శాఖల్లో పని చేసే మహిళా ఉద్యోగుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతుంది. ఉన్నత స్థాయి ఉద్యోగుల్లో కొందరు తమ శాఖలో పని చేసే మహిళా ఉద్యోగులపై కన్నేసి ఉద్దేశపూర్వకంగా శాఖపరమైన ఒత్తిడికి గురి చేస్తున్నారు. తమ దారికి తెచ్చుకోవడానికి శాఖాపరంగా ఉన్న అన్ని ఆయుధాలను వాడుతున్నారు. కీచక అధికారుల వేదింపులను బయటికి చెప్పుకోలేక ఎందరో మహిళా ఉద్యోగులు లోలోపల కుమిలిపోతు భయం భయంగా రోజులు గడిపే పరిస్థితి నెలకొంది. కొందరు మహిళలు ధైర్యం చేసి హెచ్ఆర్సి, కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే ఆ ఫిర్యాదును క్షేత్ర స్థాయిలో నొక్కి పెట్టి ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి తీసుకువస్తున్నట్టు ఆరోపణలున్నాయి.

2లో



# రాజకీయం అంటే సేవనా.. వ్యాపారమా..?

- నోటాకే ఓటు అంటున్న యువత

2లో



సూర్య కోనరావుపేట


అర్హత ఉన్నావాడే అసెంబ్లీలో ఉండాలి. పద్ధతి గల వారే పార్లమెంట్లో ఉండాలి మర్యాద ఉన్నవాడే మేయర్ అవ్వాలి. సభ్యత ఉన్నవాడే సర్పంచ్ అవ్వాలి. ఇవి అన్ని ఉన్నవాడే రాజకీయ నాయకుడు అవుతాడని యువకులు అంటున్నారు. రాబోయే స్థానిక ఎన్నికలపై ప్రత్యేక కథనం.

# మానవ సేవే మాధవ సేవ

- రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం ఆదర్శనీయం.
- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

సూర్య జగిత్యాల

మానవ సేవే మాధవ సేవ గా భావిస్తానని, రోటరీ క్లబ్ స్వచ్ఛంద సంస్థ గత 40ఏండ్లుగా అనేక స్వచ్ఛం ద కార్యక్రమాలు నిర్వహిస్తువస్తుందనీ ఎమ్మెల్యే డా. సంజ య్ కుమార్ అన్నారు. జగిత్యాల పావని కంటి ఆసు పత్రి, ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో జగి త్యాల నియోజకవర్గానికి చెందిన 22. మంది నిరుపే దలకి ఎమ్మెల్యే ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి వారి కి కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావిస్తానని రోటరీ క్లబ్ స్వచ్ఛంద సంస్థ గత 40ఏండ్లుగా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తువస్తుంది.రోటరీ క్లబ్ సేవలు అభినందనీ యం ఆదర్శనీయం అన్నారు. నివారించదగిన అందత్వం ప్రపంచంలో సగం భారత దేశం లో ఉందనీ జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కంటి శస్త్ర చికిత్స కోసం మైక్రో శస్త్ర చికిత్స మిషన్ ను ఏర్పాటు చేయటం జరిగింది,కంటి వైద్యులు కూడా ఉన్నారు ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ఉపయో గించుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని (మిగతా 2లో)



కరీంనగర్ కమిషనరేట్‌లో
# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగిసింది. ఈ లోక్ అదాలత్‌లో మొత్తం 3130 కేసులు పరిష్కారమయ్యాయని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పరిష్కారమైన కేసుల్లో పెండింగ్‌లో ఉన్న 568 కేసులతో పాటు, 210 ఈ - పెట్టి కేసులను, 2149 డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఇతర మోటార్ వెహికల్ చట్ట ఉల్లంఘన కేసులను పరిష్కరిం చారు.అంతేకాకుండా, సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల్లో బాధితుల ఖాతాల్లో నిలిపివేసిన రూ. 25,79, 883ను 103 కేసుల ద్వారా బాధితులకు కోర్టుల సమక్షంలో తిరిగి ఇప్పించడం జరిగిందని కమిషనర్ వివరించారు. ఈ లోక్ అదాలత్ నిర్వహణలో సహకరించిన గౌరవ న్యాయమూర్తులకు , పబ్లిక్ ప్రాసి క్యూటర్లకు , న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, ప్రజలకు,కక్షిదారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు

భారత సాంకేతిక రంగానికి వన్నె తెచ్చిన
భారతరత్న అవార్డు గ్రహీత మహనీయులు
స్వర్గీయ సర్ శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య
గారి జయంతి సందర్భంగా తోటి ఇంజనీర్లు
అందరికీ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు

Sri Er. MEKA RAMESH BABU Garu
Superintendent Engineer
Operation Circle, TGNPDCL, KNR

Sri Er. K.Upendar
DE/Tech&SO/CO/KNR

J.Rajam
DE/OP/Town KNR

M.Thirupathi
DE/OP/ Rural KNR

S.Laxma Reddy
DE/OP/Huzurabad

P.Chandramouli
DE/Con & MRT/ KNR

K.Srinivas
EE/Civil/KNR

N.V.Ramana Reddy
DE/DPE/KNR

TELANGANA STATE NORTHERN POWER DISTRIBUTION COMPANY LIMITED
ENGINEERS AND STAFF

# కీలక శాఖల్లో కీచక అధికారులు...!

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఈ నేపథ్యంలో జిల్లాలో ఓ మహిళా ఉద్యోగి తహసీల్దార్ స్థాయి అధికారిపై ధైర్యంగా లైంగిక వేధింపుల కేసు పెట్టి ఆ అధికారిని జైలుకు తరలించే వరకు పోరాడటం జిల్లాలో మహిళా ఉద్యోగుల్లో మనోధైర్యం పెంచినట్టయ్యింది. జిల్లాలో మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపుల సంఘటనల్లో కొన్ని....జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి వేధింపులకు పాల్పడుతున్నాడని ఆ శాఖ లో పని చేసే కొందరు మహిళా ఉద్యోగులు కొద్ది నెలల క్రితం హెచ్ ఆర్ సి ని ఆశ్రయించారు. ఈ సంఘటన పై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుని అట్టి నివేదిక తమకు సమర్పించాలని హెచ్ఆర్సి కలెక్టర్ కు నోటీసులు జారీ చేసింది. అయితే నెలలు గడుస్తున్నా ఆ అధికారిపై చర్యలు తీసుకోలేదు, బాధితులకు ఎలాంటి న్యాయం చేయకపోగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారి సమక్షంలోనే బాధితురాలిని విచారణ చేయడం విడ్డూరంగా ఉందని మహిళా ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా సంక్షేమ అధికారి ఈ విచారణలో కీలకంగా వ్యవహరించి ఆరోపణలు ఎదుకొంటున్న అధికారికి సపోర్ట్ చేస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు బాధితురాలి ఫిర్యాదును జిల్లా కలెక్టర్ వరకు చేరకుండా చూస్తున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పై మహిళా ఉద్యోగులు చేసిన ఫిర్యాదుపై నెలలు గడుస్తున్నా ఎలాంటి పురోగతి లేకపోవడం జిల్లాలో మహిళా ఉద్యోగుల భద్రతలో డొల్లతనాన్ని స్పష్టం చేస్తుందని ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి. కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ఓ మండలంలో ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయురాలిని తోటి ఉపాధ్యాయుడు లైంగికంగా వేధిస్తున్నట్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు నిందితునిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదు. చివరికి ఆ ఉపాధ్యాయురాలు కొద్దిరోజుల క్రితం ప్రజావాణి లో ఫిర్యాదు చేయడానికి వస్తే ఆ మహిళా ఉపాధ్యాయురాలి తండ్రి అధికారుల ముందే ఇక్కడ ఫిర్యాదు చేస్తే మనకు న్యాయం జరుగదని తన కుమార్తెను బయటికి తీసుకెళ్లినట్టు సమాచారం.కాగా జిల్లాలో లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల పట్ల ఉన్నతాధికారుల ఉదాసీన వైఖరితో నిందితులపై చర్యలు లేకపోగా బాధితులనే బెదిరింపులకు పాల్పడుతున్నట్టు జిల్లాలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా జిల్లాలో మహిళా ఉద్యోగుల భద్రతకు లైంగిక వేధింపుల నిరోధక కమిటీ ఏర్పాటు చేసి ఛైర్మన్ గా జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సత్తెమ్మను నియమించారు. జిల్లాలో మహిళా ఉద్యోగుల లైంగిక వేధింపుల ఫిర్యాదుల్లో పురోగతి గురించి ఫోన్ లో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సత్తెమ్మను ఫోన్ లో సంప్రదించగా వారు స్పందించక పోవడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జిల్లాలోని ఆయా శాఖల్లో మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించి మహిళా ఉద్యోగులు నిర్భయంగా ఉద్యోగాల్లో కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## తెల్లవారకముందే

# యూరియా విక్రయ కేంద్రాల వద్ద రైతుల తిప్పలు

**- జూలపల్లి సొసైటీ యూరియా సరఫరాలో నియోజకవర్గంలో మొదటి స్థానం, జిల్లాలో రెండవ స్థానం**

**- గత ఖరీఫ్ కంటే, ఇప్పటికే ఎక్కువ పంపిణీ**

**సూర్య జూలపల్లి**



తెల్లవారకముందే పంట పొలాల బాట పట్టాల్సిన రైతులు అందుకు భిన్నంగా కోడి కూయకముందే యూరియా విక్రయ కేంద్రాల వద్ద నిరీక్షించవలసి వస్తుంది.ఈ సీజన్లో రైతులకు యూరియా కష్టాలు ఇప్పట్లో తప్పేలా లేవు. యూరియా కొరత అన్నదాతలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. జూలపల్లి సహకార సహకార సంఘానికి శనివారం సాయంత్రం యూరియా వచ్చిందన్న సమా చారం తెలుసుకున్న రైతులు ఆదివారం తెల్లవారుజామునే గోదాం వద్ద వరుస కట్టారు.వరుసలో గంటల కొద్ది నిలుచుండే ఓపిక లేక నిరసించిన రైతుల చెప్పులు వరుసలో పెట్టి నిరీక్షించారు. గ్రామాల వారిగా రైతులకు గ్రామాలలో యూరియా సరఫరా చేసిన, సొసైటీలు, సిఎస్సి, ప్రైవేట్ డీలర్ల ద్వారా టోకెన్లు జారీ చేసిన కూడా రైతులు యూరియా కోసం క్యూ కట్టడంతో అధికారులు, విక్రయదారులు ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సొసైటీ నిర్వాహ కులు,వ్యవసాయ అధికారులు రైతుల నుంచి ఆధార్ కార్డు,పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ ప్రతులను తీసుకొని ఒక్కో రైతుకు రెండు యూరియా బస్తాలు ఇస్తున్నట్లు తెలిపారు. రైతులను కట్టడి చేయడానికి పోలీసులు బందో బస్తు ఏర్పాటు చేశారు. రెండు యూరియా బస్తాలతో తమ కష్టాలు తీరేలా లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇప్పటికే యూరియా చల్లుకోవలసి ఉండేనని యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పంట పొలాల వద్దకు వెళితే ఆకు పచ్చగా ఉండాల్సిన పొలాలు అన్ని పసుపుపచ్చగా మారిపో తున్నాయని పంటలు అదను దాటకముందే యూరియా చల్లాలని అదను దాటిన తర్వాత యూరియా చల్లిన ఫలితం ఉండదని ఆలస్యం అయితే పంటల దిగుబడి పై ప్రభావం చూపెట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ఇచ్చే యూరియా బస్తాల సంఖ్య పెంచాలని ఎకరం ఉన్న రైతుకు రెండు బస్తాలు, 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా రెండు బస్తాలు ఇవ్వడం సరికాదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా అందించడంలో విఫలమైందని రానున్న స్థానిక ఎన్నికల కొరకు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఓట్లు అడగడానికి వచ్చేటప్పుడు యూరియా కొరకు పెట్టిన కష్టాలు మర్చిపోవద్దని ఓటుతో బుద్ధి చెబుతమని మహిళలు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. సొసైటీకి 450 బస్తాల యూరియా రాగ ఒక్కో రైతుకు రెండు బస్తాల యూరియా అందించామని, మిగిలిన సుమారు 140 మంది రైతులకు 2 రోజుల్లో పంపిణీ చేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

**అధికారులు యూరియా కేటాయిస్తే రైతులకు పంపిణీ చేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటాం.**



యూరియా పంపిణీలో జూలపల్లి సొసైటీ జిల్లాలో రెండవ స్థానం నియోజక వర్గంలో మొదటి స్థానంలో ఉంది. సొసైటీ పరిధిలో జూలపల్లి, కోనరావుపేట, పెద్దాపూర్,కుమ్మరికుంట గ్రామాలు ఉండగా వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు ఇతర గ్రామాల రైతులకు యూరియా ఇవ్వడం వల్ల,కొందరు రైతులు భవిష్యత్ అవసరాల కొరకు నిలువ చేసుకోవడంతో కొరత ఏర్పడింది. సంఘానికి ఎప్పుడు యూరియా కేటాయించిన ఎల్లవేళలా రైతులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉంటాం.

**- కొంజర్ల వెంకటయ్య,సహకార సంఘం చైర్మన్**

**కొందరు రైతులు యూరియా నిల్వ చేసుకోవడంతో సన్న చిన్న కారు రైతులు ఇబ్బందులు పడుతున్నారు.**



మండలంలో 13209 ఎక రాలలో వరి,4406 ఎకరా లలో పత్తి, 55 ఎకరాలలో మొక్కజొన్న పంటలు సాగు అవుతున్నాయి.ఈ సీజన్లో మండలానికి 1500 మెట్రిక్ టన్నుల యూరియా కోట కేటాయించగా సెప్టెంబర్ 10 వరకు 1041 మెట్రిక్ టన్నులు పంపిణీ పూర్తి అయిం ది. కొంతమంది రైతులు భవిష్యత్ అవసరాల కొరకు యూరియా నిలువ చేసుకోవడం వల్లనే చిన్న, సన్న కారు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం ఖరీఫ్ కంటే ఇప్పటికే రెండు మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ జరిగింది. జిల్లా అధికారులకు మండల రైతుల అవసరాల ను తెలిపి త్వరలోనే అధిక మొత్తంలో యూరియా రైతులకు పంపిణీ చేస్తాం.

**- మండల వ్యవసాయ అధికారిణి, టి.ప్రత్యూష**

### రైతులకు యూరియా పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలం



అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు రైతులకు సరిపడ యూరియా అందే విధంగా చూడాలని లేకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కొరకు అడిగే హక్కును కోల్పోతారని, అధికార పార్టీ ప్రభుత్వానికి రైతులు ఓటుతో బుద్ది చెప్పక తప్పదు. కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో యూరియా కొరత రాలేదు. పంటలు అదను దాటకముందే యూరియా అందేలా చర్యలు చేపట్టాలి.

**- పొలగాని సతీష్, జూలపల్లి రైతు**

# రాజకీయం అంటే సేవనా.. వ్యాపారమా..?

**సూర్య కోనరావుపేట**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మండలం లోని యువకులకు ప్రజలకు అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. అసలు రాజకీయం అంటే సేవ.? వ్యాపారమా.? అని తెలియక యువకులు,ప్రజలు సతమౌతున్నారు. కానీ రాజకీయ నాయకులు మాత్రం రాజకీయాన్ని పూర్తిగా వ్యాపారంగా మార్చేశారని అతి తక్కువ సమయంలో రాజకీయ నాయకులు వేల కోట్లకు పడిగెత్తారన్నారనన్నారు. నిజమైన నాయకులు సేవకోసం రాజకీయాలకు వస్తే వేల కోట్లు ఎలా సంపాదించా రని యువతప్రశ్నిస్తుంది. ప్రస్తుత సమాజంలో అధికారాన్ని ఆసరాగా చేసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రజలకు రావలసిన ధనాన్ని రాజకీయ నాయకులు దోచుకుంటున్నారని ప్రజలువిమర్శిస్తున్నారు. ప్రస్తుత సమాజంలో సేవ చేసే రాజకీయ నాయకులు అరుదుగా ఉన్నారని, అధికారం కోసం, ఆస్తులు సంపాదించుకోవ డానికి మాత్రమే రాజకీయంలోకి వస్తున్నారని బలంగా ప్రజల్లో నాటుకుపోయింది. ప్రజలు ఓట్లు వేసి అలసిపోయారని, రోజు రోజుకు రాజకీయ నాయకులను మోసం చేసే నాయకులు పెరిగిపోయారని ఆవేదన చెందుతున్నారు. ఏ ఒక్క రాజకీయ నాయకుడు కూడా సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి రావడం లేదని భావన ప్రజల్లో ముఖ్యంగాయువకుల్లో ఉంది. యువకులు నోటాకే ఓటు వేస్తామని బాహటంగానే చెబుతున్నారు. పూటకో జెండా రోజుకో పార్టీ మారే నాయకులను నమ్మే పరిస్థితి, అటువంటిటప్పుడు రాజకీయ పార్టీలను నమ్మే పరిస్థితి లేదని అర్థంమౌతుంది. ప్రజలు యువకులు రాజకీయ నాయకులపై అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎలక్షన్లప్పుడే ప్రజలు గుర్తుకు వస్తారా..? అని రాజకీయ నాయకులను ప్రశ్నిస్తున్నారు. అర్హత ఉన్నోడే అసెంబ్లీలో ఉండాలి. పద్ధతి గల వారే పార్లమెంట్లో ఉండాలి. మర్యాద ఉన్నవాడే మేయర్ అవ్వాలి.సభ్యత ఉన్నవాడే సర్పంచ్ అవ్వాలని, ఇవి అన్ని ఉన్నవాడే రాజకీయనాయకుడవుతాడని యువకులు అంటున్నారు. ఈ సారి ఎన్నికల్లో యువతముఖ్య భూమిక పోషించే అవకాశం ఉందని అర్థమౌవుతుంది. దేనినైనమార్చగలిగే సత్తా కేవలం యువతరానికే ఉందన్నట్లుగా స్థానిక ఎన్నికల్లో వ్యవహరించబోతున్నట్లు అర్థమవుతుంది.

## మానవ సేవే మాధవ సేవ.

*(మొదటి పేజీ తరువాయి)*

రాయికల్ జగిత్యాల లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మంచాల కృష్ణ ,రోటరీ క్లబ్ సభ్యులు చారి,కొత్త ప్రతాప్,సిరిసిల్ల శ్రీనివాస్,,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం, డా.వెంకటేశ్వర్, డా.ధీరజ్, డా.విజయ్,కరవత్తుల భూమన్న, ఎన్నాకులఅశోక్, మాజీ వైస్ ఎంపీపీ సురేందర్, కోలగని సత్యం,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్,పొలాజీ సత్యం,శేఖర్,ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మేదరులు సమాజ సేవకులు

**సూర్య కరీంనగర్**

తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం సాంస్కృతిక విభాగ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం రోజున హైదరాబాద్ బైరామల్ గూడ తెలంగాణ నాట్యమేళంలో సాంస్కృతిక విభాగ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో జరిగింది.తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోగ్రిగల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి ప్యారసాని రమాకాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ సమావేశానికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మేదరి మహేంద్ర కుల కళాకారులు హాజరు అయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ మేదరులు పర్యావరణహిత వస్తువులు తయారు చేసే మేదరులు సమాజ సేవకులు అని కొనియాడారు.వెదురు లభించక, ప్లాస్టిక్, స్టీలు పోటీ తట్టుకోలేక మేదరులు తల్లడిల్లుతున్నారని, ఆర్థికంగా , సామాజికంగా, రాజకీయంగా వెనకబడి వున్నారని అభిప్రాయ పడ్డారు.మేదరులను చైతన్య పరచడానికి, పర్యావరణానికి హాని కలిగించని వెదురు వస్తువుల ఉపయోగించేలా అవగాహన కల్పించడానికి కవులు,కళాకారులు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో కరీంనగర్ కు చెందిన బొల్లం బాలకృష్ణ రచించిన పున్నమి పూత పుస్తకాన్ని ఆవిష్కరించారు.అదేవిధంగా వరంగల్ జిల్లా కు చెందిన మస్కు కుమార స్వామి రచించి ఆలపించిన జై మేదరన్న పాటను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు నట సామ్రాట్ బొమ్మిడి నరేష్ కుమార్,రేపాల నరసింహ రాములు, దండుగుడుం ఉపేందర్,ఏకుల అయోధ్య,పద్మశ్రీ స్వామి, కొంటు సంపత్,శేషాద్రి, బాలరాజు,,శ్రీకాంత్, సాయితో పాటు మరియు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మేదరి కళాకారులు పాల్గొన్నారు .



# సులబ్ కాంప్లెక్స్ ప్రారంభానికి మోక్షం ఎన్నడో!

**- ఇబ్బందుల గురవుతున్న ప్రయాణికులు, ప్రజలు - రాజకీయ పార్టీల ఫ్లెక్సీలకు అనవుగా మారిన సులబ్ కాంప్లెక్స్**
**- పట్టించుకోని అధికారులు, నాయకులు**

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రాజీవ్ గాంధీ బస్టాండ్ ఆవరణలో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్ సముదాయము ప్రారంభానికి నోస్కోక నిరుపయోగంగా ఉన్నది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బస్టాండ్ ఆవరణలో టాయిలెట్స్ లేక ప్రయాణికులు అటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న గ్రామ ప్రజల విమర్శల నేపథ్యంలో ఎట్టకేలకు అప్పటి ప్రభుత్వము స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు కేటాయించి సకాలంలో నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయగా కాంట్రాక్టర్ పనులు చేపట్టి బిల్లులు రాకున్నా నత్త నడకన ఎట్టకేలకు సులబ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి అయినప్పటికీ దానికి నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం పనులు కూడా పూర్తి అయి ఉపయోగనికి సిద్ధంగా ఉన్న సులబ్ కాంప్లెక్స్ ప్రారంభం కాకా మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రయాణార్థం ఈ బస్టాండ్ కి ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారు. సులబ్ కాంప్లెక్స్ సౌకర్యం



లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ బస్టాండ్‌కి సమీపంలోనే అన్ని శాఖల కార్యాలయాలు అందుబాటులో ఉండడంతో కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కూడా సులబ్ కాంప్లెక్స్ ప్రారంభించినట్లయితే సౌకర్యార్థకంగా ఉంటుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు రాక అప్పుల పాలయినట్లు కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతమంది ప్రజాప్రతినిధులు మారినప్పటికీ కూడా బస్టాండ్ ఆవరణలో నిర్మించిన సులబ్ కాంప్లెక్స్ విషయాన్ని ఎవరు పట్టించుకోవడంలేదని సులబ్ కాంప్లెక్స్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు, నాయకులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ పట్టించుకోవడంలేదని గ్రామానికి చెందిన పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా మహిళాల ఇబ్బందులు వర్ణారాహితం అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సులబ్ కాంప్లెక్స్ ప్రారంభానికి నోస్కోకపోవడం ఒక ఎత్తు అయితే దానికి అడ్డంగా వివిధ పార్టీల రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు శుభాకాంక్షలు దర్శనమిస్తూ ఫ్లెక్సీ లకు సులబ్ కాంప్లెక్స్ అనువుగా మారిందని పలువురు నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రయాణికుల ఇబ్బందులనుదృష్ట్యా ప్రజా నాయకుడైన ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ సులబ్ కాంప్లెక్స్ ప్రారంభానికి అధికారులకు ఆదేశాల ద్వారా చర్యలు తీసుకుంటే బాగుండని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# సహకార సంస్థలంటే నమ్మకం, సమానత్వం, పురోగతి

**- సిమ్లాలో.. న్యాప్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు**

**సూర్య గంభీరావుపేట**

సహకార సంస్థలంటే కేవలం వాణిజ్య మాధ్యమం మాత్రమే కాదని, నమ్మకం, సమానత్వం, సమిష్టి పురోగతి యొక్క ఉద్దేశమని న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు అన్నారు. ఆదివారం ప్రపంచ సహకార సంవత్సరం 2025 లో భాగంగా హిమాచల్ ప్రదేశ్ సిమ్లాలో జరుగుతున్న జాతీయ సహకార సదస్సు కార్యక్రమంలో హిమాచల్ ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి ముఖేష్ అగ్నిహెూత్రి, ఇఫ్కో చైర్మన్ దిలీప్ సంఘానిలతో కలిసి పాల్గొన్నారు. హిమాచల్ ప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ పర్యవేక్షణలో జాతీయ



సహకార సదస్సు సహకార పునర్జీవనం. సమిష్టి సహకార బలం ద్వారా భారతదేశ భవిష్యత్తు రూపొందించడంలో సహకార కమిటీలు సాధికారత పారదర్శకత ఆవిష్కరణకు ఈ సమావేశంతో ఒక కొత్త కోణాన్ని చూపించిందని ఈ సమావేశంలో కొండూరు రవీందర్ రావు ప్రసంగించారు.

**- వ్యవసాయం,సహకారాన్ని బలోపేతం కోసం చర్చ...**

హిమాచల్ ప్రదేశ్ పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్ర మంత్రి సుఖ్వీందర్ సింగ్ సంకూతో కొండూరు రవీందర్రావు సమావేశం నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం సహకారాన్ని బలోపేతం గురించి చర్చించారు.



## ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు మొక్కులు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ అన్నపూర్ణ ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ పోచమ్మ తల్లి దుర్గమ్మలకు మొక్కులు చెల్లించుకున్న యూనియన్ సభ్యులు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంట పండాలని అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా గ్రామంపై ఉండాలని కోరుకున్నారు. అనంతరం అన్నపూర్ణ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎత్తిపోతలు అన్నపూర్ణలో 2.98 టిఎంసిలు

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి 2 పంపుల ద్వారా నీటి ఎత్తిపోత కొనగుతుంది. 3.5 టిఎంసిల సామర్థ్యంగల రిజర్వాయర్‌లో 2.98 టిఎంసి నీరు చేరుకుంది. మిడ్ మానేరు నుండీ 6400 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయగా, 11వ ఫ్యాకేజి లోని రంగనాయక రిజర్వాయర్ కు 6600ల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఇన్ ఫ్లో తగ్గడంతో గత కొద్ది రోజుల నుండీ నీరు తగ్గుతున్నట్లు అధికారులు తెలిపారు.

## వాణినికేతన్ స్కూల్ విద్యార్థులు కరాటేలో ప్రతిభ

**సూర్య,ఇల్లంతకుంట**

మండల కేంద్రంలోని వాణినికేతన్ హై స్కూల్ విద్యార్థులు కరాటేలో ప్రతిభ కనబరిచారు. కరీంనగర్‌లో ఆదివారం జరిగిన సౌత్ ఇండియా కరాటే చాంపియన్షిప్ 2025లో పలువురు విద్యార్థులు మెడల్స్ సాధించారు. ఏనుగుల సుశాంత్ గోల్డ్ మెడల్ సాధించగా, చెలిమిల రక్షిత, చొప్పరి విగ్నేశ్వర్, సావన పెల్లి ప్రహల్యలు సిల్వర్ మెడల్స్ సాధించారు. చొప్పరి హర్షిత, నల్గొండ అక్షర, చొప్పరి శ్రీజైలు కాంస్య పతకాలు కైవసం




చేసుకున్నారు. కుమిటే విభాగంలో విగ్నేశ్వర్ సిల్వర్ మెడల్ అందుకున్నాడు. కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి, కరాటే మాస్టర్ శరత్‌లతో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ విప్‌ను సన్మానించిన మహిళా సంఘాల మహిళలు

**సూర్య చందుర్తి**



ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను చందుర్తి మండలం లింగంపేట కురుమ, రజక, మహి సంఘాలు,నాయకులు ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది, కురుమ సంఘానికి ప్రహరీ గోడ,బోరు అలాగే భవనం ముందు బ్రిడ్జికి రజక సంఘానికి. బోరు ఆగిపోయిన భవనానికి మహిళా సంఘ భవనానికి పూర్తిస్థాయిలో నిధులు సమకూరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని ఆయా సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగంపేట కురుమ.రజక మహిళా సంఘాలు కాంగ్రెస్ నాయకులు, శేఖర్, రవీందర్ రావు గణేష్, రాజు,సుధాకర్. వినోద్, రవి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్ని విజవంతం చేయాలి

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి**

**సూర్య గంభీరావుపేట**



మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 16న సిరిసిల్లలో జరిగే మాదిగ ఆత్మీయ సమ్మేళనం ఆత్మీయ సన్మాన సభను మండలంలోని మాదిగ సోదరులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బరుకుటం తిరుపతి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళన సభ కరపత్రాలను ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక నాయకులు కత్తెర దేవదాస్,అంకని భాను లక్ష్మీనారాయణ,వెంకట్ రాములు,అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల శంకర్,నాయకులు శనిగరం నరేష్ వర్మ, ఇరిగి సందీప్, గ్యార శంకర్, గొల్లపల్లి స్వామి, తిరుపతి, శ్యామ్, ఉదయ్, సాగర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా దుకాణాల్లో పోలీసుల తనిఖీలు...

**- ఎస్సై వేముల లక్ష్మణ్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో ఆదివారం ఎస్సై వేముల లక్ష్మణ్ పలు కిరణ దుకాణాల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ నిషేధిత గాంజా, నాటు సారా తయారీకి ఉపయోగపడే పట్టిక, బెల్లం మొదలగున వాటిపై తనిఖీలు చేసి షాపు యజమానులకు వార్నింగ్ ఇచ్చారు. గ్రామంలో ఎవరు కూడా ప్రభుత్వ నిషేధిత పదార్థాలు అమ్మినా, సరఫరా చేసినా శాఖ పరిమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుంటుంబాలకు మాజీ ఎంపిపి పరమార్శ

**సూర్య ఇల్లంతకుంట**



మండలంలోని వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన సొల్లు కరుణాకర్ తండ్రి సొల్లు బాలయ్య మృతి చెందగా, సోమారంపేట గ్రామానికి చెందిన నర్సింగోజు శ్రీనివాస్ తండ్రి నర్సింగోజు రామస్వామి మృతి చెందగా, గొల్లపెల్లి గ్రామానికి చెందిన సురు బిరయ్య, తిరుపతి తండ్రి సురు మల్లయ్య మృతి చెందగా మృతుల కుటుంబాలను మాజీ ఎంపీపీ వుట్కూ రి వెంకట రమణారెడ్డి పరామర్శించారు. అ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు మామిడ్ల కనకరాజు, భాగ్యరెడ్డి, లవ రెడ్డి, సొల్లు ప్రశాంత్, సొల్లు కిష్టస్వామీ, బత్తినీ లక్ష్మణ్, చంద్రమౌళి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

సోమవారం 15 సెప్టెంబర్ 2025



# సీఎం సెలవు తీసుకోకుండా ప్రజలకు సేవ చేస్తున్నారు

**- అధికారులు కూడా ప్రజలకోసం సెలవులు తీసుకోవద్దు**

**- అత్యవసర సమయంలో అందుబాటులో ఉండాలి - వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి**

**- మాదిగ కుంటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి - మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**సూర్య, రాయికల్**

ప్రస్తుతం సైక్లోన్ ప్రభావం వల్ల రాష్ట్రంలో వర్షాలు అధికంగా కురుస్తున్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ, సెలవంటూ తీసుకోకుండా ప్రజా సేవ చేస్తున్నారని,అధికారులు కూడా అత్యవసర సమయంలో సెలవులు తీసుకోకుండా ప్రజలకు అందుబాటులో ఉండి రక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి అన్నారు.రాయికల్ పట్టణంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థల అభివృద్ధి పథకం కింద రాయికల్ మున్సిపల్ కు 15 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఇట్టి నిధులు పట్టణంలో నెలకొన్న అత్యవసర ప్రాధాన్యత అంశాలకు,పనులకు వినియోగించాలని ముఖ్యంగా మురికి కాలువల నిర్మాణం ప్రధాన అంశంగా తీసుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు. గతంలో జిల్లాలోనే సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతంలో రాయికల్ మున్సిపల్ కూడా



ఒకటని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు అధికారులు చేపట్టి డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, అధికారులను అప్రమత్తం చేస్తున్నారని,దానికి అనుగుణంగా స్థానిక అధికారులు సైతం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు.

**- మాదిగ కుంటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి**

రాయికల్ పట్టణ నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద గల (మాదిగ) కుంటను ప్రస్తుతం మున్సిపల్ కు వచ్చిన నిధులలో ఐదు కోట్లు కేటాయించి,పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని జీవన్ రెడ్డి అన్నారు. ఇట్టి కుంటలో మురికి నీరు చేరి, ప్రజలకు ప్రాణ సంకటంగా మారిందని,ఇరిగేషన్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసి ఇట్టి కుంట సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టాలని ఆయన అన్నారు.ఇట్టి కట్టకు శాశ్వత పరిష్కారం లభించాలంటే కుంటలో మొత్తం మురికి నీరును తొలగించి శుభ్రం చేయించాలన్నారు.అలాగే పటేల్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్డు వెంబడి ఎఫ్ టి ఎల్ కంటే ఎత్తుగా మురికి కాలువ నిర్మాణం చేపట్టి కట్ట కిందికి మురికి నీరు చేరేలా చర్యలు చేపట్టాలని,అలాగే వర్షపు నీరు నిల్వ ఉండేలా అలాగే ఎస్సారెస్పీ కెనాల్ అనుసంధానం చేస్తూ కుంటను పరిశుభ్రంగా ఉంచితే హుస్సేన్ సాగర్ లాగా,జల దృశ్యం లాగా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు.దీనికి మున్సిపల్, ఇరిగేషన్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. శక్తి సమస్య పరిష్కారంకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు.పట్టణంలో పారిశుద్ధ్య ప్రదాన అంశంతో పాటు మంచినీటి వ్యవస్థను కూడా చక్కదిద్దేల మున్సిపల్ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సేవ కోసం నిరంతరం సెలవంటూ లేకుండా పనిచేస్తున్నారని అలాగే సంబంధిత జిల్లా మండల గ్రామ అధికారులు సెలవులు తీసుకోకుండా అత్యవసర సమయంలో ప్రజలకు అండగా ఉండి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,మండల నాయకులు బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,దాసరి గంగాధర్, షాకీర్, పొన్నం శ్రీకాంత్,తలారి రాజేష్,కొమ్ముల ఆదిరెడ్డి,గడ్డం గంగారెడ్డి,కడకుంట్ల నరేష్, రాకేష్ నాయక్, ఏలేటి జలంధర్, కొత్త పెల్లి గోపాల్, గుండేటి ఆనందం, సాగర్, రాజేష్, సంతోష్, రవీందర్, రాజారెడ్డి, సాయి పాల్గొన్నారు.




## వసతి గృహ విద్యార్థినుల తల్లిదండ్రులతో సమావేశం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని బాలికల కళాశాల వసతి గృహం ఎ సంక్షేమ అధికారిణి శ్రీకళ వసతి గృహంలోని విద్యార్థినుల తల్లిదండ్రులతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహాల్లో విద్యార్థినులకు కల్పిస్తున్న వసతుల గురించి వివరించారు. పోషక పదార్థాలతో కూడిన రెండు పూటలా రుచికరమైన భోజనం, ఉదయం అల్పాహారం,సాయంత్రం స్నాక్స్ అందజేస్తున్నామన్నారు. ఆడపిల్లలకు విద్యా ప్రాముఖ్యత గురించి వివరించారు. డిగ్రీ పూర్తి చేసిన తర్వాత టిఎస్ స్టడీ సర్కిల్ గురించి తెలియజేశారు. సెల్ ఫోన్ వాడకం వలన కలుగు నష్టాలను వివరించారు. పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్ వంటి నేరాల గురించి అవగాహన కల్పించారు. తల్లిదండ్రుల నుండి పలు సలహాలు సూచనలు స్వీకరించారు. అనంతరం వసతి గృహంలో పేరెంట్స్ విద్యార్థినుల కోసం మెనూ ప్రకారం వండిన భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## నిరుపేద యువతి వివాహానికి ఎమ్మెల్యే సహాయం


**సూర్య మెట్‌పల్లి**



నిరు పేద కుటుంబానికి చెందిన యువతి వివాహానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆర్థిక సాయాన్ని అందించారు. పట్టణానికి చెందిన సానియా బేగం అనే యువతి వివాహం ఉండగా వారి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఆదివారం యువతి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ నాయకులు అందజేశారు.

## గొల్లపల్లి మండల ఆర్ఎంపి, పిఎంపి ఎన్నికలు ఏకగ్రీవం

**సూర్య, గొల్లపల్లి**



గొల్లపల్లి మండలంలోని ఆర్ఎంపి, పిఎంపి ఎన్నికలు జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యం లో మండల అధ్యక్షులు గా గూడ లక్ష్మీనారా యణ, ప్రధాన కార్య దర్శిగా శాతర్ల రవి, కోశాధికారిగా సూరమళ్ళ సతీష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన సభ్యులకు గొల్లపల్లి మండలంలోని ఆర్ఎంపి పిఎంపి సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గూడ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి శాతర్ల రవి మాట్లాడుతూ తన మీద నమ్మకం తో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గొల్లపల్లి మండల ఆర్ఎంపీ, పిఎంపి మిత్రులకు, ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన జిల్లా కమిటీ సభ్యుల కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, కోశాధికారి చంద్రశేఖర్ రావు ఎథిక్స్ కమిటీ చైర్మన్ మహేందర్,లీగల్ అడ్వైసర్ శేఖర్,గొల్లపల్లి ఆర్ఎంపి, పి.ఎం.పి సభ్యులు పాల్గొన్నారు.

## మురుగు కాలువలలో చెత్త వేస్తే చర్యలు

**- మున్సిపల్ కమిషనర్ మోహన్**

**సూర్య మెట్‌పల్లి**



పట్టణ ప్రజలు మురుగు కాలువలలో చెత్త, వాటర్ బాటిల్స్, గాజు సీసాలు, ప్లాస్టిక్ కవర్‌లు వేయవద్దని వాటిని వేరుగా చేసి మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 19వ వార్డు గోల్ హనుమాన్ దేవాలయం వెనుక మురుగుకాలువలో చెత్త పేరుకుపోయి మురుగు నీరు రోడ్డు పై ప్రవహించడంతో పేరుకుపోయిన వాటర్ బాటిల్స్, చెత్తను పారిశుద్ధ్య కార్మికులతో తొలగించారు. ఎవరైనా మురుగు కాలువలలో చెత్త వేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. జవాన్ ముజీబ్, పారిశుధ్య కార్మికులు ఉన్నారు.

## యాదవులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తాం

**సూర్య మేడిపల్లి**



జనాభా ప్రాతిపదికన యాదవులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక ప్రెసిడెంట్ ఘనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఆదివారం రోజు యాదవ సంఘంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మేదరవేణి రామాంజనేయులు యాదవ్, అంకం శంకర్ యాదవ్, గుండెల నాగేష్ యాదవ్, జాల ముండయ్య యాదవ్, మండల నాయకులు మేకల మహేందర్ యాదవ్, బైర శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యవర్గంలోనికి 64 మందిని సభ్యులుగా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ యాదవ సంఘం కార్యవర్గ సభ్యులు భీనవేని గంగ మల్లయ్య, గంగన వేణి వీర మల్లయ్య, గంగన వేణి శంకర్, పోచయ్య, మధు, జక్కుల రాజేష్, కొక్కెర రాజ మల్లయ్య, మల్లేష్, గంగ రాజం, గంగారెడ్డి, రాజు, బాలయ్య, మల్లేష్, నాగ భూమయ్య, చింతల సురేష్‌లు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థినుల తల్లిదండ్రులతో సమావేశం

**సూర్య మల్యాల**

జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే.రాజ్ కుమార్ ఆదేశాల మేరకు మల్యాల ఎస్సి బాలికల వసతి గృహంలో సంక్షేమ అధికారిణి శ్రీకళ వసతి గృహంలోని విద్యార్థినుల తల్లిదండ్రులతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారిణి శ్రీకళ మాట్లాడుతూ వసతి గృహాల్లో విద్యార్థినులకు కల్పిస్తున్న వసతుల గురించి వివరించారు. పోషక పదార్థాలతో కూడిన రెండు పూటలా రుచికరమైన భోజనం, ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ అందజేస్తున్నామన్నారు. ఆడపిల్లలకు విద్యా ప్రాముఖ్యత గురించి వివరించారు. సెల్ ఫోన్ వాడకం వలన కలుగు నష్టాలను వివరించారు. పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్ వంటి నేరాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థినుల తల్లిదండ్రుల సలహాలు సూచనలు స్వీకరించారు. అనంతరం వసతి గృహంలో పేరెంట్స్ విద్యార్థినుల కోసం మెనూ ప్రకారం వండిన భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

సోమవారం 15 సెప్టెంబర్ 2025



### మాజీ ఎమ్మెల్యేలు కొరుకంటి, పుట్ట మధుకర్ వ్యాఖ్యలను

# ఖండించిన యువజన కాంగ్రెస్

**- పెద్దపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యేలు కొరుకంటి చందర్, పుట్ట మధుకర్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ నాయకుడు ఇరికి మహేష్ ప్రకటించారు. పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి రాజేష్ సూచనలతో మహేష్ స్పందించారు.గత 21 నెలల్లో పారిశ్రామిక ప్రాంతంలో సుమారు 900 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు.రామగుండం హక్కు అయిన 1లి800 మెగావాట్ల పవర్ ప్లాంట్ పునర్నిర్మాణం చేసి, స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్న రాజ్ ఠాగూర్‌పై విమర్శలు చేయడం చందర్‌కు సిగ్గుచేటని పేర్కొన్నారు.అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం మున్సిపల్ అధికారుల పరిధి అని, దానికి ఎమ్మెల్యేకు సంబంధం లేదని గుర్తుచేశారు. ESI హాస్పిటల్ తిరిగి రామగుండంలో నిర్మాణం కోసం 150 కోట్లతో 100 పడకల ఆసుపత్రి టెండర్లు పూర్తిచేసిన ఘనత రాజ్ ఠాగూర్‌దేనని తెలిపారు.సింగరేణి ఒప్పంద కార్మికులకు 5,000 లాభంలో వాటా కల్పించిన ఘనత మంత్రి డి. శ్రీధర్ బాబు, రాజ్ ఠాగూర్‌దేనని గుర్తుచేశారు. NTPC 3లి800 పవర్ ప్లాంట్ నిర్మాణానికి ప్రజాభిప్రాయం సేకరించి ముందుకు తీసుకెళ్లింది రాజ్ ఠాగూర్ అని వివరించారు.మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి డి. శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యపై చేసిన వ్యాఖ్యలను కూడా ఇరికి మహేష్ తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ హయాంలో శ్రీపాద ఎల్లపల్లి ప్రాజెక్టు నిర్మించి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించిందని, అలాగే మంథని, కామనపూర్ , ముత్తారం, రామగిరి, పాలకుర్తి మండలాలకు సాగునీరు అందించిన ఘనత కూడా శ్రీధర్ బాబుదేనని చెప్పారు.కాళేశ్వరం ద్వారా పెద్దపల్లి జిల్లాకు ఒక్క ఎకరానికి కూడా నీరు రాలేదు. అవగాహన లేకుండా మాజీ ఎమ్మెల్యే మధుకర్ మాట్లాడటం బాధాకరం అని మహేష్ వ్యాఖ్యానించారు.మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం మానుకొని, అభివృద్ధికి సంబంధించిన సూచనలు చేయాలని యూత్ కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో మల్లరెడ్డి , తిరుపతి రెడ్డి, మోత్కుకురి అవినాష్, యండి ఫాయజ్, సారయ్య నాయక్, గోసుకుల సతీష్, కర్ర నవీన్ కుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం మండల మహిళా అధ్యక్షురాలిగా ఇమ్మడి జ్యోతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ ఆర్యవైశ్య సంఘం మండల మహిళ అధ్యక్షురాలిగా ఇమ్మడి జ్యోతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నలుమాచు ప్రభాకర్ తెలిపారు. మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల మహిళా అధ్యక్షురాలిగా ఇమ్మడి జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా యాంసాని జయ, కార్యవర్గ సభ్యులుగా తంగళ్ళపెల్లి వనజ, గుల్బం శారద, గుల్భం మంజుల, కోలేటి జ్యోతి, దేశి సుజాత, గుల్బం లత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్మడి జ్యోతి మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళా అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని, తనపై నమ్మకంతో ఆర్యవైశ్యులు మహిళా అధ్యక్షురాలిగా ఎన్నుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## వికలాంగురాలికి ఆర్థిక సహాయము

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామానికి చెందిన వికలాంగురాలైన కావ్య కు పెద్దపల్లి ఐటిఐ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అసోసియేషన్ సభ్యులు కొంకటి శ్రీనివాస్ .గోపు శ్రీనివాస్, పెరిసింగుల సంతోష్ రెడ్డి, కొలిపాక లక్ష్మీనరసయ్యల జన్మదినం సందర్భంగా సేవాభావంతో వికలాంగురాలుకి వారు నగదును అందించినట్లు అసోసియేషన్. అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య తెలిపారు.సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ అన్నెడి వెంకటరెడ్డి,వాకర్స్ ఇంటర్నేషనల్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ సయ్యద్ అతీప్.డాక్టర్ కంకటి శ్రీనివాస్, డాక్టర్ వేముల రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## అండర్-14 కబడ్డీ, వాలీబాల్ పోటీలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

**సూర్య, సెంటినరీ కాలనీ**




స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టోర్నమెంట్ (ఎస్.జీ.ఎఫ్.టీ)లో రామగిరి మండలం కల్వచర్లలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్-14 కబడ్డీ పోటీలలో కే.కార్తీక్, డి.అనిరుద్, ఎం.రాకేష్, బి.కౌశిక్, యం.శ్రీయష్, ఏ.రాఘవేంద్ర, ఏ.ప్రకాష్ రాజ్, ఓ.రిత్విక్, ఎస్.విగ్నేష్, టి.విష్ణువర్ధన్, కె.విష్ణులు పాల్గొన్నారు. అండర్-14 వాలీబాల్ పోటీల్లో విద్యార్థినిలు ప్రతిభ చాటారు. వీరందరినీ పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల. శ్రీనివాస్, పి.ఈ.టి అన్నమల్ల రంజిత్ కుమార్ లు అభినందించారు.

## నాలుగు కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**-ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి సహకారంతో**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ లోని ఇస్లాంనగర్ లో నివసిస్తున్న ఖాదీర్-సాదేఖ కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 3564/- ల ఆర్థిక సహాయంను సుందరం ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి సహకారంతో ఆదివారం అందించారు. న్యూ ఎస్సీ కాలనీలో ఉంటున్న ఆరెల్లి వెంకటేష్ (46) అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యంను అందజేశారు. గుండారం గ్రామపం చాయతీ పరిధిలోని రాజాపూర్ కి చెందిన కుంభం కనకయ్య కుడి కాలు ఇన్ఫెక్షన్ ఐన కారణంగా తీసేయడంతో ఇంటివద్దే ఉంటున్న ఇతనికి 25 కేజీల బియ్యం అందించారు. ఇదే గ్రామపంచాయతికి చెందిన రాజేంద్రనగర్ లో వుంటూ, కూలిపని చేస్తూ జీవనం కొనసాగిస్తున్న ఉప్పరి శ్రీనివాస్ అనారోగ్యం కారణంగా ఇంటివద్దే వుండటంతో ఇతనికి 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు మాజీ ఎంపీటీసీ, సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి సహకారంతో ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, దండే తిరుపతి, కుక్క ప్రసాద్, మాజీ వార్డ్ మెంబర్ జంగిలి అంజి, దండే రమేష్ తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన కార్మికుడిని పరామర్శించిన టిబిజికెఎస్ అధ్యక్షుడు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ భూపాలపల్లి కేటీకే-6 లో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మొండయ్య ను హైదరాబాదులోని ఒమేగా హాస్పిటల్‌లో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి పరామర్శించారు. కార్మికుని పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గురైన కార్మికునికి మెరుగైన వైద్యం అందించాలని సింగరేణి జిఎం( కో-ఆర్డినేషన్) తాడబోయిన శ్రీనివాస్, డాక్టర్ బాలకోటయ్య ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోండ్ర వెంకన్న గౌడ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



గౌడ జన హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామ మాజీ సర్పంచ్ కోండ్ర వెంకన్న గౌడ్ ను మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించారు. జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రటరీ రాగుల సిద్ది రాములు గౌడ్ లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల కొరకు రాష్ట్ర జాతీయ నాయకులతో కలిసి పోరాటం చేస్తానని తెలియజేసారు. అదేవిధంగా ప్రమాదవశత్తు తాటి చెట్టు పై నుంచి పడి చనిపోయిన గీత కార్మికులకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా, గాయాలపాలైన వారికి రూ.5 లక్షలు అందించాలని, తాటి చెట్లు ఎక్కే ప్రతి గీత కార్మికునికి ద్విచక్ర వాహనాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నా పై నమ్మకంతో మూడవసారి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న అమరవేణి నర్సాగౌడ్, రాగుల సిద్ది రాములు గౌడ్ కు, రాష్ట్ర జిల్లా నాయకులకు వెంకన్న గౌడ్ పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేసారు.

## టిబిజికెఎస్ యూనియన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఫిట్ కమిటీ నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి సూచనలు మేరకు ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య ఆర్జీ-3 డివిజన్ ఓసిపి-2 ప్రాజెక్ట్ నూతన పిట్ కమిటీని నియమించారు. ఫిట్ సెక్రెటరీగా వేముల రవిశంకర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా వీరగోని సంతోష్ గౌడ్, బేస్ వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీగా చిప్ప సురేష్, రిలే-ఏ ఇంచార్జి గా బర్ల సుధాకర్, రిలే-బి ఇంచార్జ్ గా పోయిల భూమయ్య, రిలే-సి ఇంచార్జిగా సామల రాజు లను నియమించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, నడిపెల్లి ప్రదీప్ రావు ,గట్టు శ్రీనివాస్, రమేష్ ఊరడి, బోయినపల్లి శ్రీకాంత్ రావు, డివిజన్ కమిటీ నాయకులు సుద్దాల తిరుపతి ,గండి శ్రీనివాస్, దాసరి మల్లేష్, ఎండి షరీఫ్, ఎల్ పి ఫిట్ సెక్రటరీ వివి గౌడ్, నాయకులు కొప్పుల సురేష్, కుమ్మరిగుంట వెంకటేశం, తిరుపతి, తదితరులు పాల్గోన్నారు.

## రామగిరి ఖిల్లాలో మద్యపానం నిషేధం

**-పోలీసుల తనిఖీలు ముమ్మరం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి ఖిల్లా లో మద్యపానం ను పోలీసులు నిషేధించినట్లు తెలిసింది. ఇటీవల రత్నాపూర్ గ్రామ శివారులోని రామగిరి ఖిల్లా ప్రాంతంలోని గుట్టలలో పలు గ్రామాల యువకులు మద్యం సేవించి గొడవ పడ్డారు. దీంతో స్థానిక ఎస్.ఐ శ్రీనివాస్ అక్కడికి చేరుకుని వారిని చెదరగొట్టారు. ఈ ప్రాంతంలో మద్యం సేవించి యువకులు హంగామా చేస్తున్నారని పోలీసులు ప్రతిరోజూ పహారా కాస్తున్నారు. ఆదివారం స్థానిక ఏ ఎస్ ఐ కొత్త వినోద్ రామగిరి ఖిల్లా ప్రాంతంలో సహారా నిర్వహించారు అటువైపు వెళుతున్న వ్యక్తులను వాహనాలను నిలిపి వేసి విచారణ జరిపారు మద్యం బాటిళ్లతో ఎవరైనా వెళ్తున్నారా! అని తనిఖీలు చేశారు.

# రాజ్యాంగం ద్వారా మహిళలను గౌరవించే విధంగా చట్టం రూపొందించిన ఘనత అంబేద్కర్ దే

**- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మ్యాదరి అశోక్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాజ్యాంగం ద్వారా మహిళలను గౌరవించే విధంగా చట్టం రూపొందించిన ఘనత అంబేద్కర్ దే అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది మ్యాదరి అశోక్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా తహసీల్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రాచీన భారత దేశంలో స్త్రీలకు గౌరవం, మర్యాద, అధికారం అనే అంశాల పట్ల విమర్శలు ఉండేవి. అంబేద్కర్ గత చరిత్రను గమనించి భవిష్యత్తు భారతంలో మహిళలు గౌరవించబడాలని అన్ని రంగాల్లో భాగస్వామ్యం కల్పించాలని రాజ్యాంగంలో పొందుపరిచి చట్టం ద్వారా రక్షణలు రూపొందించుటకు దారి




చూపారు అని తెలిపారు. అలా దేశ ప్రథమ పౌరులు ద్రౌపది ముర్ము రాష్ట్రపతిగా ఉన్నారు అన్నారు. దేశ రాజధాని ముఖ్యమంత్రి ఒక మహిళా, దేశ ఆర్థిక మంత్రి ఒక స్త్రీ ఉన్నారంటే అంబేద్కర్ దార్శనికత ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చని అన్నారు. వారు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అన్ని వర్గాలు ఎదగాలని వారి సిద్ధాంతం అని తెలిపారు. దేశంలో కుల వివక్ష ఉన్నన్ని నాళ్ళు రిజర్వేషన్స్ ఉంటాయని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమం నిర్వహిస్తున్న నల్ల శ్యామ్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దెల నారాయణ, మేనేని రవీందర్ రావు మనం జిల్లా స్టాఫర్, కాయితి శ్రీనివాస్, కూర్మాచలం ఉమామహేష్ న్యాయవాది, ఆన ంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి, తక్కళ్ళ దేవయ్య ఎడిటర్ మట్టిపూలు, రాగం రమేష్ నేటికేసరి జిల్లా స్టాఫర్, బాసమల్ల చంద్రశేఖర్, పల్లె రవి, దాసండ్ల కమలాకర్, సంకె మహేష్, చెనల్ల సుమన్, నల్ల సురేష్, బెత్తపు శ్రీనివాస్, మ్యాకల పరమేశ్వర్, కోడిపల్లి విష్ణువర్ధన్, దాసరి లచ్చయ్య,కండ్లే పెద్ద లక్ష్మణ్, పల్లె జలందర్, కొక్కు గంగాధర్ బిజెపి పట్టణ అధ్యక్షులు, ఆముద రాజు పట్టణ ప్రధాన కార్యదర్శి, ముద్దమళ్ళ గంగాధర్, ఇట్యాల రాము పట్టణ ఉపాధ్యక్షులు, మద్రిపల్లి సాగర్ కోశాధి కారి, గాదాసు రాజేందర్ ఉపాధ్యక్షులు, ముద్దం గంగారెడ్డి కార్యదర్శి, గద్దల లక్ష్మి కార్యదర్శి, కదార్ల లావణ్య, ముద్దమళ్ళ ప్రభాకర్,తదితర అంబేద్కర్ వాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్-బిఆర్ఎస్ ఒక్కతాను ముక్కలే

**- 2024 లోనే రెండు పార్టీలు అనధికారకంగా విలీనం - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్**

**సూర్య, జగిత్యాల:**

బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేసేందుకు ఒప్పందం జరిగిందని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు వంద ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలు చేసినట్లుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కతాను ముక్కలేనని 2004లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంతో మొదలుకుంటే నేటి వరకు టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు అనధికారికంగా విలీనం అయిపోయాయని సత్యం అన్నారు. 2004లో కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల్లో పొత్తు పెట్టుకుని గెలిచి కేంద్రంలో రాష్ట్రంలో అధికారాన్ని పంచుకున్నాయని తెలంగాణ ఉద్యమాన్ని అణచివేయడంలో అప్పటి టి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లో కలుపుకున్నారని విమర్శించారు. 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్,టిడిపి, టిఆర్ఎస్,సిపిఐ పార్టీలన్నీ మహాకూటమి పేరుతో బిజెపిని ఓడించడానికి కలిసి పోటీ చేసిన విషయం తెలంగాణ ప్రజలు మరచిపోలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కుటుంబ సభ్యులతో సహ కెసిఆర్ ఢిల్లీకి తీసుకెళ్లి సోనియాగాంధీ కాలు మొక్కి కాంగ్రెస్ లో విలీనం చేస్తామని చెప్పిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. 2014లో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ లో చేరారని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారని ఎవరి పార్టీ ఏ పార్టీలో విలీనానికి సంకేతం ఇచ్చినట్లు ఉందో చెప్పాలని అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటింగుకు దూరంగా ఉంటే ఆరోపణలు చేస్తున్న పీసీసీ అధ్యక్షులు గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రాష్ట్రపతి అభ్యర్థికి బి ఆర్ఎస్ పార్టీ ప్రచారం చేసి ఓటు



వేసినప్పుడు ఆ బంధాన్ని ఏమంటారో చెప్పాలని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ ఓటింగుకు గైర్హాజరైతే మాట్లాడడం కాదని హాజరై ఓటేసిన ఇండియా కూటమి ఎంపీల ఓట్లు ఎందుకు క్రాస్ అయ్యాయో అర్థం చేసుకోవాలని అన్నారు. సిబిఐ చట్టపరిధిలో తన పని తాను చేసుకుంటుందని సిబిఐ ఆలస్యం గురించి మాట్లాడకుండా 2023 డిసెంబర్ 9వ తారీకున తర్వాత అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు చేయడంలో ఎందుకు ఆలస్యం అవుతుందో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. బిఆర్ఎస్ బిజెపి భావ సారూప్యత లేని పార్టీలని అలాంటప్పుడు ఎలా కలుస్తాయని ఇలాంటి విషయంలో బిజెపిపై బురదజల్లే విధానాన్ని కాంగ్రెస్ పార్టీ మానుకోవాలని సూచించారు..

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన బైక్ మెకానిక్ కట్టెకోల సుధాకర్ అర్చన దంపతులకు ఏడు నెలలు నిండక ముందే కూతురు జన్మించడం జరిగింది.బిడ్డ బరువు కేవలం 800గ్రాములు ఉండటం వలన డాక్టర్ మూడు నెలలు వెంటిలేటర్ పై ఉంచాలని సూచించారు.పెద్ద ఖర్చుతో కూడుకున్నది కావున ఆర్థిక చేయూతనివ్వాలని కోరిన వెంటనే రాయికల్ శ్రీ నవదుర్గ సేవా సమితి మార్కండేయ నగర్ వారి ఆధ్వర్యంలో సుధాకర్ దంపతులకు 28,500/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గంట్యాల ప్రవీణ్ మాట్లాడుతూ "మానవసేవే - మాధవసేవ"గా ఇలాంటి కార్యక్రమంలో శ్రీ నవ దుర్గా సేవా సమితి ముందు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గట్టు వినయ్,సభ్యులు గొల్లపర్తిని భరత్,ముంజ సుజిత్, ఆనంద్, ఉపాధ్యక్షులు మధు, శ్రీరాముల సాయి, ప్రధాన కార్యదర్శి మోర చైతన్య, కోశాధికారి సంఘ రాము, సంయుక్త కార్యదర్శి మానాల రాము, రాచకొండ సురేష్, పురోహితులు గట్టు నవీన్ పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా బహుజన ముక్తి మోర్చా ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

**సూర్య, మల్యాల**



జగిత్యాల జిల్లా బహుజన ముక్తి మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం మల్యాల మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రేవెల్లి రవీందర్ మాట్లాడుతూ కుల జన గణన చేయాలని ఈవీఎం లు రద్దుచేసి బ్యాలెట్లు పేపర్లు ప్రవేశపెట్టాలని అన్నారు ఈ దబ్ల్యూ ఎస్ ద్వారా ఓ బి సి ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు కాలేజీ ప్రవేశాలలో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలలో తీవ్రఅన్యాయం జరుగుతుం దన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రఘువీర్ నీరటి రవీందర్ జితేందర్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ మెంబర్ బొల్లి కిషన్ గంగ నర్సయ్య రవీందర్ అజయ్ సురేష్ శ్రీనివాస్ లక్ష్మణ్ తిరుపతి శంకర్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని చింతకుంట చెరువు సమీపంలో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాల యంలో ఆదివారం శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంత రం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహిం చారు. ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మాను భవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ & ఛైర్మన్ వడ్ల గట్ట రాజన్న, వొద్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, మల్లారెడ్డి, కోటగిరి శ్రీనివాస్, రాజేష్, దసూరి సాయి కృష్ణ, సత్యనారాయణ - మాధవి, చెన్నూరి శ్రీధర్, అర్చకులు ప్రణయ్, నరేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆత్మీయ కలయిక

**సూర్య మేడిపల్లి**



మండలంలోని తొంబర్రావ్ పేట్ గ్రామంలో ఆదివారం రోజు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మీయంగా గ్రామ ప్రజలతో కలిసి తేనేటి విందులో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నియోజకవర్గంలో చేసే అభివృద్ధి పనుల గురించి చర్చించుకున్నారు. ఆది శ్రీనివాస్ సహాయ సహకారాలతో మండ లాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని నిర్ణయించుకు న్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదం వినోద్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరు నాగ రాజు, ఫ్యాక్స్ డైరెక్టర్ గడ్డం జలంధర్ రెడ్డి, బద్దం రాజేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, సీనియర్ నాయకులు ఉరుమడ్ల నరసయ్య, మామిడి శేఖర్, రాజారెడ్డి, రామ్ రెడ్డి, రాజారామ్, గ్రామ కుల సంఘ పెద్దలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ పావని హాస్పిటల్ ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**- ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన**

**సూర్య, మల్యాల**



మల్యాల మండలం తాటిపెల్లి గ్రామంలోని గ్రామపంచాయతి ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె చౌరస్తాలో గల శ్రీ పావని మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డా. పెద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి (యం.డి) ఆద్వర్యంలోఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు దాదాపు 240 మంది రోగులకు ఉచిత బిపి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు అనంతరం ఉచితంగా రోగులకు మందులు అందజేశారు . ఈ సంద ర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంగ ఆనంద రెడ్డి, విడిసి ఛైర్మన్ అట్ల మహిపాల్ రెడ్డి, కంచర్ల లక్ష్మన్ చారి మాట్లాడుతూ, వాన కాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏమైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలని సూచించారు. తమ గ్రామానికి వచ్చి ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన డా. శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల చిన్న మల్లయ్య, బెజ్జంకి చిన్న దుర్గయ్య, అట్ల రాంరెడ్డి, ఉండేటి మోహన్, సింగిరేణి మల్లేశం, అయిల్నేని ప్రభాకర్, తూకుట్ల రాజిరెడ్డి, మిట్టపెల్లి తిరుపతి రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది బూరుగు ప్రభాకర్, వొల్లాల జలేందర్, నరేష్, శ్రావణ్, దివ్య, పాల్గొన్నారు.

## 377 మొక్కలునాటిన సీ&ఎండీ బలరాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి భూపాలపల్లి డివిజన్ లో ఆదివారం సీ%ఛ%ఎండీ నేనావత్ బలరాం నాయక్ 377 మొక్కలు నాటారు. దీంతో 20,370 మొక్కలు నాటడం జరిగింది. రానున్న తరాలకు మనం అందించగలిగే గొప్ప సంపద "మొక్కలు నాటి- వాటిని సంరక్షించడం" అని ఆయన సందేశం ఇచ్చారు.

### పారమిత విద్యార్థులకు

# నేషనల్ స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డులు

**సూర్య కరీంనగర్**



స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు కె.లక్షిత్, ఎ.వికాస్ తమ శాస్త్రీయ వినూత్న ఆవిష్కరణలకుగాను నేషనల్ స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డు-2025 పొందారని ప్రధానోపాధ్యాయులు గోపి కృష్ణ తెలిపారు.వీరు తమ గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహుతో కలిసి 2025 సెప్టెంబర్ 12న హైదరాబాద్ సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎమ్ బి) లోని పి.ఎం.భార్గవ ఆడిటోరియంలో డాక్టర్ కె.వి.రావు సైంటిఫిక్ సొసైటీ నిర్వహించిన వార్షిక అవార్డు కార్యక్రమంలో కె.లక్షిత్, ఎ.వికాస్‌లను 10 వేల రూపాయల నగదు బహుమతి, ప్రసంసా పత్రాలు, అవార్డులతో సత్కరించారు. సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఐఐసీఎస్‌సీ బెంగళూరులోని సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ మాధవి లతా గాలి, సిఎస్ఐఆర్ సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ, హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ వినయ్ కె.నండికూరి ప్రధాన అతిథులుగా విచ్చేసి విద్యార్థులను సర్టిఫికేట్, ట్రోఫీ, మెడల్, పది వేల రూపాయల నగదు బహుమతితో సత్కరించారు.విద్యార్థులు తమ ఆవిష్కరణ "గణిత పరమైన జ్యామితీయ మార్గాల నమూనా"ను డాక్టర్ కె.వి.రావు శాస్త్రీయ సంఘం హైదరాబాద్‌లో నిర్వహించిన స్పార్క్ ఇన్నోవేషన్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు.ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రష్మిత, వియుయం ప్రసాద్, వినోద్ రావు, హనుమంత రావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రబీంద్ర పాత్రో, నాగరాజు గైడ్ టీచర్, లలిత్ మోహన్ సాహు, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఘనంగా ఎస్విజేసి విద్యాసంస్థల 25వ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



విద్యార్థికి తల్లిదండ్రులను జన్మనిస్తే గురువు పునర్జన్మ ఇస్తారని అన్నారు. మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ నేడు కరీంనగర్ పట్టణంలోని రంగినేని గార్డెన్లో ఎస్విజేసి విద్యాసంస్థల 25వ వార్షికోత్సవ వేడుకలను క్లౌడ్బరిస్ట్ ఫీస్ట్ పేరుతో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, ఎస్విజేసి విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరు మహిపాల్ రెడ్డిలు హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన గణపతి స్వాగతం నృత్యం అలరించింది. దాంతోపాటు ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీ చెందిన విద్యార్థులు.. చేసిన సాహస కృత్యాలు ప్రత్యేకతను సంచరించుకున్నాయి. అనంతరం విద్యార్థులు అనేక సంస్కృత ప్రదర్శనలు చేపట్టారు. ఉత్సాహంతో కేరింతలతో ఆద్యంతం కన్నుల పండుగగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు శ్రీనివాస్ మరియు మాట్లాడుతూ...విద్యార్థి ఇంటర్మీడియట్ విద్య నుండి ఐదు సంవత్సరాల వరకు రాత్రిపూట కష్టపడి చదివితే తన యొక్క 50 సంవత్సరాల జీవితం. సుఖమయంగా సంతోషంగా ఉన్నతంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మొబైలకు దూరంగా ఉంటూ.. అహర్నిశలు విద్యతో పాటు క్రీడల్లో ముందుండాలని..తద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారన్నారు. అదేవిధంగా ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీకీ చెందిన ఇద్దరు విద్యార్థులు భారత నావిక దళానికి సెలెక్ట్ కావడం సంతోషదాయకమన్నారు. అదేవిధంగా గత ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఆరు ర్యాంకులు సాధించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, ఎస్ వి జె సి విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూర్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి రామ్ రెడ్డి, వరప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు హుజురాబాద్‌లో టిఎల్ఎం మేళా

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల్లోని సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీయడం కోసం ఈనెల 15వ తేది సోమవారం టిఎల్ఎం మేళా నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండల స్థాయి టిఎల్ఎం మేళా హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలురు పాఠశాలలో నిర్వహిస్తారని, ప్రతి పాఠశాల నుండి కనీసం 3-5 టిఎల్ఎంలను ప్రదర్శించాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయుడు మాత్రమే టిఎల్ఎంలను మేళాకు ఉదయం 10 గంటలకు తీసుకురావాలని, ప్రతి టిఎల్ఎంకు సంబంధించిన రాతప్రతిని తప్పనిసరిగా సమర్పించాలని, ఏకోపాధ్యాయ పాఠశాలల ఉపాధ్యాయుల సౌకర్యార్థం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సర్దుబాటు చేయనున్నారని అన్నారు.

**- 16న మండల స్థాయి కళా ఉత్సవాలు**

ఈనెల 16వ తేది మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని వివిఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి కళా ఉత్సవ్-2025 నిర్వహించనున్నట్లు ఎంఈఓ బి. శ్రీనివాస్ తెలిపారు. ఈ ఉత్సవాల్లో 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న ప్రభుత్వ, రెసిడెన్షియల్, ప్రైవేట్ పాఠశాలల, జూనియర్ కాలేజీ విద్యార్థులు పాల్గొంటారు. ఉత్సవాల్లో వోకల్, వాద్య సంగీతం, శాస్త్రీయ/ఫోక్ నృత్యం, నాటక ప్రదర్శన, విజువల్ ఆర్ట్స్, సంప్రదాయ కథ చెప్పడం లాంటి అంశాలలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు.

# హిందీ దినోత్సవం సందర్భంగా సన్మానం

**సూర్య కరీంనగర్**


కరీంనగర్ సాయినగర్‌లోని శరత్ సాహితీ కళా స్రవంతి కార్యాలయంలో సెప్టెంబర్ 14న హిందీ దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి సబ్బని లక్ష్మీనారాయ ణ అధ్యక్షత వహించారు.దక్షిణ భారత హిందీ ప్రచార సభ, హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు ఉప్పల రామేశం, బోయినపల్లి హనుమంత రావు, ఎం.ఏ.లతీఫ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై హిందీ భాష జాతీయ సమైక్యతకు తోడ్పడే భాషగా ప్రాధాన్యం ఉందని, హిందీని వ్యాప్తి చేయడం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే హిందీ ప్రచార సభ స్థాపకుల్లో ఒకరైన బోయినపల్లి వెంకట రామారావు సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు చింతల సత్యనారాయణ, పాలితం సుధాకర్,వి.సత్యనారాయణ, కాపర్తి శ్రీదేవి,ఎస్. బాలరాజు, సందిపట్ల జయలక్ష్మి, రాముడి శ్రీదేవి పాల్గొన్నారు. హిందీ ప్రేమికులు బి. సూర్యారావు, కె.చంద్రమోహన్‌రావు కూడా హాజరయ్యారు. నిర్వాహకులు హిందీ ఉపాధ్యాయులను, సాహిత్యకారులను ఘనంగా సన్మానించారు.




# పాఠశాల యాజమాన్యం ఉదారత

**- బాలిక కుటుంబానికి ఆర్థిక సాయం**

**సూర్య,చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్ యాజమాన్యం తన ఉదారతను చాటుకుంది.మండలంలోని వెదురుగట్ట గ్రామానికి చెందిన గర్వంద రవీందర్ చిన్న కుమార్తె గర్వాంద దీప్తిక (12) ఈ నెల 5న వెదురుగట్టలోని వారి ఇంటిలో పాము కాటుకు గురై మృతి చెందింది. అయితే దీప్తిక పట్టణంలోని శ్రీ కృష్ణవేణి హైస్కూల్లో 7వ తరగతి చదువుతోంది.విషయం తెలుసుకున్న పాఠశాల యాజమాన్యం మానవతా దృక్పథంతో స్పందించింది. పాఠశాల కరస్పాండెంట్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మరణించిన బాలిక కుటుంబానికి ఆదివారం 5వేల ఆర్థిక సాయం అందించారు. అలాగే బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాలిక చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదరికంలో ఉన్నప్పటికీ దీప్తిక తండ్రి అనేక అగచాట్లు పడుతూ తన కుమార్తెలను చదివిస్తుండగా, దురదృష్టవశాత్తు పాముకాటుతో దీపిక మరణించడం బాధాకరమన్నారు.కుటుంబ సభ్యులను ఓదార్చారు.కార్యక్రమంలో శ్రీకృష్ణవేణి హై స్కూల్ ప్రిన్సిపాల్ సాంబరాజు, ఇంచార్జ్ మేడి శంభయ్య, ఉపాధ్యాయులు మారం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గుండెపోటుతో బిజెపి నాయకుడు మృతి

**సూర్య, వీణవంక**

బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు అబ్దుల్ అఖిల్ గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. వివరాల ప్రకారం... వీణవంక మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకుడు ఎండి.అబ్దుల్ అఖిల్ గుండెపోటు రావడంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ అబ్దుల్ అఖిల్ మృతి చెందినట్లు తెలిపారు.

## పాసుపోర్టు పోయినది

పత్తిపాక శ్రీనివాస్ S/O లచ్చయ్య గ్రామం. మల్యాల మం. చందుర్తి. జిల్లా. రాజన్న సిరిసిల్ల మల్యాల నుండి చందుర్తి కి ద్విచక్ర వాహనం మీద వెళ్తుండగా పాస్ పోర్ట్ పడిపోయింది. ఎవరికైనా దొరికిన నం. **8179934395**కి కాల్ చేయగలరు.

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఘన్ముకుల ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇటీవల జరిగిన ఎస్జిఎఫ్ మండల స్థాయి పోటీలలో పాల్గొని కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలలో విజేతలుగా నిలిచి, 30 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు షాబీర్ పాషా, ఉపాధ్యాయులు అభినందించారు.

# కరాటే పోటీలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల కరీంనగర్ పట్టణంలో జరిగిన సౌత్ ఇండియా ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్ పోటీలలో గ్లోబల్ శోటోకాన్ కరాటే డో ఇండియా హుజురాబాద్ విద్యార్థు లు ప్రతిభ కనబరచి బహుమతులు సాధించారని జిల్లా అసోసియేషన్ అధ్య క్షుడు, బ్లాక్ బెల్ట్ కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కరాటే పోటీలలో అండర్-12లో ఎస్కే షాదుల్ల బాబా సిల్వర్ మెడల్, అండర్-13లో సిహెచ్ సాయి చరణ్ గోల్డ్ మెడల్, అండర్-9లో ఎండి అబ్దుల్ అమాన్ సిల్వర్ మెడల్, అండర్-9 అమ్మాయిల విభాగంలో ఎండి. తస్లీమ్ సిల్వర్ మెడల్, అండర్-14లో జున్ను కావ్య, ఓ.సన్నిహిత లు బ్రాంచ్ మెడల్స్, అండర్-14లో గౌసియా ఫాతిమా గోల్డ్ మెడల్, అండర్-7లో పి.వేదాంశీ గోల్డ్ మెడల్ సాధించారని అన్నారు. కాగా బహుమతులు సాధించిన విద్యార్థులను టాప్రా జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కొలిపాక సమ్మయ్య, కాంగ్రె స్ నాయకులు ఉప్పు శ్రీనివాస్, అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటి మాజీ అధ్యక్షులు ఖాలీద్ హుస్సేన్‌లు అభినందించారు.

# పద్మనగర్ లోని సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోండి

**- సదుపాయాలు పరిశీలించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**



పద్మనగర్‌లో ఇటీవల ప్రారంభించిన సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. అన్ని వసతులతో విశాలం గా ఉన్నటువంటి మార్కెట్‌ను ప్రజలు సందర్శించి అన్ని రకాల వెజ్ నాన్ వెజ్ కొనుగోలుకు ఉపయోగించుకోవాలని రోడ్లపై కొనుగోలు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు వాహనాల పార్కింగ్ తదితర ఇబ్బందులు తలెత్తుతాయని సమీకృత మార్కెట్‌లో అమ్మేవాళ్లకు, కొనుగోలు చేసే వారికి పార్కింగ్‌తో పాటు విశాలమైన ఫ్లాట్ ఫామ్స్, మరుగు దొడ్లు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కూరగాయల వ్యాపారులు,నాన్ వెజ్ వ్యాపారులు రోడ్డు మీద కాకుండా సమీకృత మార్కెట్లో అమ్మాలని నరేందర్ రెడ్డి సూచించారు.

# మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ పెద్దపీట

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టు బడి ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు మహిళలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వ కంగా కలిసి శాలువతో సన్మానించారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళ లను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్య మంత్రి సంకల్పించారని అన్నారు. అనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా



ప్రభుత్వంలో మహిళలకు 20వేల పైచిలుక కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు వారు ఆర్థికంగా ఎదగాలని మైక్రో ఎంటర్ప్రైజేషన్, మహిళా శక్తి స్టిచ్చింగ్ సెంటర్స్, ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్స్, సోలార్ పవర్ ప్లాంట్, డైరీ యూనిట్స్ వంటి వాటిని ఏర్పాటు చేయడం కోసం బ్యాంకు లింకేజీ వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. 2024 25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ ద్వారా 20084 కోట్లు, 2025–26 సంవత్సరానికి 58 కోట్లు బ్యాంకు లింకేజీ అందజేయడం జరిగిందని తెలిపారు. 4350 సంఘాలకు 5 కోట్ల 72 లక్షల వడ్డీ లేని రుణా లను మంజూరు చేయడం జరిగిందని పేర్కొ న్నారు. మహిళా సంఘాల సభ్యురాళ్లకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లోన్ బీమా, ప్రమాద బీమా స్కీం వలన ఎంతో మంది కి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రమాద వశాత్తు ఎవరైనా సంఘ సభ్యులు చనిపోతే వర తీసుకున్న రుణం మాఫీ తో పాటు పదిలక్షల వరకు ఇన్సూరెన్స్ చెల్లించడం జరుగు తుందని తెలిపారు. వేములవాడ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఆశీర్వా దాలు అందజేయాలని పిలుపునిచ్చారు.

## పోటీని తట్టుకోలేక...సింగరేణిలో బొగ్గు ధర తగ్గించారోచ్....

**-కష్టాలు పొంచి ఉన్నాయి...నష్టాలు రాకుండా చూసుకోవాలి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశ, విదేశాల నుంచి బొగ్గు మార్కెట్ లో విపరీతమైన పోటీ పెరుగుతుంది. దీనికి తగ్గట్టుగా బొగ్గు ధరలను తగ్గించడం తో మార్కెట్ లో మన సింగరేణి బొగ్గుకు గిరాకీ తగ్గింది. సింగరేణి సంస్థ కు ఉన్న వినియోగదారులు ఈ బొగ్గు తీసుకోవడానికి విముఖత చూపుతున్నారు. దీంతో సింగరేణి బొగ్గు కన్నా, పక్క రాష్ట్రాల బొగ్గు ధరలు తగ్గించడంతో వినియోగదారులు అటు వైపు మొగ్గు చూపుతున్నారు. దీనితో మన బొగ్గు ధర తగ్గించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సింగరేణి బొగ్గు ధర కోల్ ఇండియా బొగ్గు కన్నా మూడింతల రేట్లు ఎక్కువ అని చెప్పవచ్చు. సింగరేణి బొగ్గు పవర్, నాన్ పవర్ సెక్టార్ లలో అమ్ముతారు. పవర్ సెక్టార్ లైన తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రం లోని జెన్ కో, ట్రాన్స్ కో, ఇతర కంపెనీలకు 95 శాతం బొగ్గు సరఫరా చేస్తాం. ఈ క్రమంలో ఒరిస్సా రాష్ట్రం లోని ఎంసిఎల్, మహారాష్ట్రలోని చంద్రాపూర్ డబ్ల్యుసిఎల్ వంటి సంస్థలు బొగ్గు ధరలు తగ్గించడం తో నాన్ పవర్ వ్యాపారులైన సిమెంట్, స్పాంజ్, ఐరన్, సెరామిక్స్, ఫార్మసీ తో పాటు ఇతర కంపెనీ యజమానులు తక్కువ ధరకు ఇచ్చే బొగ్గు కొనుగులు వైపు మరలిపోయారు. దీనికి తోడు మన పక్కనే ఉన్న ఎన్టీపీసీ సంస్థ కూడా మన బొగ్గు కొనుగోలు చేయలేమని తేల్చి చెప్పింది. ఉద్దెర ఖాతా ఉన్న కొన్ని విద్యుత్



కంపెనీలు మన బొగ్గు తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నాయి. మార్కెట్ లో తీవ్రమైన పోటీ ఉందని చెప్పవచ్చు. మన బొగ్గు ఉత్పత్తిలో 15 శాతం బొగ్గును నాన్ పవర్ సెక్టార్ లకు అమ్మే సింగరేణి సంస్థ ఈసారి 5 శాతం కూడ అమ్మలేకపోయింది. బొగ్గు ధర ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఇక బొగ్గు కొనలేమని వినియోగదారులు నిక్కచ్చిగా తేల్చి చెప్పేసారు. ఈ క్రమంలో మనం 5 లక్షల టన్నుల బొగ్గు కూడ అమ్మలేకపోయాం. ఇక దేశంలో ప్రైవేట్ సెక్టార్ పెరిగిపోవడంతో మన బొగ్గుకు గిరాకీ తగ్గిందని చెప్పవచ్చు. ఒరిస్సా రాష్ట్రంలో 25 మిలియన్ టన్నుల కెపాసిటీ కలిగిన ఉత్కల్ మైన్ ప్రారంభం కాబోతుంది. సెప్టెంబర్–2 నాటికే దేశంలో ప్రైవేట్ మైన్ ల ద్వారా 78 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పటికే 131 బొగ్గు బ్లాక్ లు గుర్తించగా 63 బొగ్గు బ్లాక్ లలో బొగ్గు ఉత్పత్తి అవుతుంది. మరో 200 బ్లాక్ లను వేలం వేయనున్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని సింగరేణి లో ఒక టన్నుకు సుమారు రూ.741/– తగ్గించేశారు.


**రాబోయే కాలంలో మనకు కష్టాలే....**

ప్రైవేట్ బొగ్గు బ్లాక్ లు పెరగడంతో వారికి వ్యయం తగ్గడంతో బొగ్గు ధర తగ్గిస్తున్నారు. సింగరేణి సంస్థలో వ్యయం మొత్తం తగ్గడం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకొని సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ ఆధ్వర్యంలో డైరెక్టర్లు కొప్పుల వెంకటేశ్వర్లు(పి అండ్ పి), ఎల్.వి.సత్యనారాయణ(ఆపరేషన్), గౌతమ్ పోట్రు(పా), మోకాళ్ళ తిరుమల్ రావు(ఈఅండ్ఎం), ఈడి బదావత్ వెంకన్న జాదవ్, జీఎంలు, అధికారులు మళ్లీ డిపార్ట్మెంట్ సమావేశాలు ఏర్పాటు చేసి సంస్థ స్థితిగతులను వివరిస్తున్నారు. పోటీలో ఉండాలంటే కష్టపడి పని చేయాలి. భారీ యంత్రాల పనిగంటలు పెంచాలి, వ్యయం తగ్గించాలి, ఉత్పత్తి పెంచాలని ప్రచారం చేస్తున్నారు.

## కర్ర శ్రీహరి మృతి పట్ల బోయినపల్లి వినోద్ కుమార్ సంతాపం

**సూర్య, కరీంనగర్**

సర్పంచ్‌గా, పాక్స్ చైర్మన్‌గా, ఎంపీపీగా, జడ్పీటీసీగా నాలుగు దశాబ్దాల కాలం ప్రజా సేవ చేసి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకొని, మచ్చలేని నాయకుడిగా పేరు తెచ్చుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి మృతి చెందడం పట్ల మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు.హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కర్ర శ్రీహరి మృతి చెందారని, నిబద్ధత, నిజాయితీ కలిగిన ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండపోతాయని వినోద్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా కోహెడ మండలం ప్రజానీకానికి కర్ర శ్రీహరి మృతి తీరని లోటు అని వినోద్ కుమార్ పేర్కొన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని చెబు



తూ వారి కుటుంబ సభ్యులకు వినోద్ కుమార్ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

## 13 ఏళ్ల ప్రేమ బంధం తెగింది...భార్య ను హత్య చేసిన భర్త

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని వకిల్ పల్లె ప్లాట్ లలో ఆదివారం మధ్యాహ్నం పూసాల రమాదేవి(35) అనే వివాహిత ను భర్త కృపాకర్ దారుణంగా హత్య చేశారు. కుటుంబ కలహాలతోనే హత్య జరిగినట్లు తెలిసింది. గత 13 సంవత్సరాల క్రితం మంచిర్యాల కు చెందిన రమాదేవి–కృపాకర్ ప్రేమ వివాహం చేసుకున్నారు. గత కొన్ని రోజుల క్రితం అత్త వారి ఇంటితో గొడవ పడి మంచిర్యాల కు వెళ్లిన ఆమె తిరిగి భర్త దగ్గరకు వచ్చింది. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య గొడవ జరగడం తో హత్యకు గురి అయినట్లు తెలిసింది. ఈమెకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. గోదావరిఖని ఏసిపి మడత రమేష్, గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాద్ రావు, రామగిరి ఎస్ఐలు శ్రీనివాస్, పురుషోత్తమ దివ్య లు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గుండెపోటుతో బిజెపి నాయకుడు మృతి

**సూర్య, వీణవంక**



బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు అబ్దుల్ అఖిల్ గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. వివరాల ప్రకారం.... వీణవంక మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకుడు ఎండి. అబ్దుల్ అఖిల్ గుండెపోటు రావడంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ అబ్దుల్ అఖిల్ మృతి చెందినట్లు తెలిపారు. గతంలో కూడా అతనికి హార్ట్ సర్జరీ అయిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## హలో సార్(అధికారులు)
## జరా ప్రజల సమస్యలు పట్టించుకోండి

**- అధికారుల తీరుపై మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆగ్రహం**

**సూర్య,రాయికల్**



హలో సార్ (అధికారులు) నేను జీవన్ రెడ్డిని మాట్లాడుతున్నాను.. జరా ప్రజల సమస్యలు పట్టించుకోండి.భారీ వర్షాల వల్ల ప్రజలు మురికి నీటితో ఓ పక్కువరదల వల్ల కుంటలు తెగిపోయి మరోపక్క ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వారి సమస్య పరిష్కరించండి అంటూ అధికారులను మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు.రాయికల్ పట్టణంలో గత కొన్ని రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రాయికల్ ఇటిక్యాల బైపాస్ రోడ్డులో శాలివాహన కుమ్మరి సంఘం ముందర మురికి నీరు వెళ్లకుండా కొందరు వ్యక్తులు అడ్డంగా పైప్ లైన్ మూసివేయడంతో మురికి నీరు చెరువు లాగా నిలిచిపోయి,దుర్వాసన వెదజల్లడంతో స్థానిక కాలనీవాసులు, సంఘ సభ్యులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా,వెంటనే స్పందించిన ఆయన సంఘటన స్థలం వద్దకు వెళ్లి పరిశీలించారు.అక్కడి నుండే సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి వెంటనే సమస్య పరిష్కారం కు చర్యలు తీసుకోవాలని కోరగా, ఏ.ఈ.లేరని రెండు రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తానని కమిషనర్ తెలపడంతో జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఓ పక్క ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అత్యవసర సమయాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశిస్తే,విధుల పట్ల నిర్లక్ష్యం చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్య పరిష్కరించాలని,అవసరమైతే పోలీస్ ప్రొటెక్షన్ తీసుకొని మరి సమస్య పరిష్కరించాలని తెలుపగా,కమిషనర్ స్పందించి తమ మున్సిపల్ సిబ్బందితో సమస్య పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు.అలాగే పట్టణ శివారులోని అంకిరెడ్డి కుంట వద్ద తూముకు తలుపు లేకపోవడంతో నీరు వృథాగా పోతున్నదనీ,అలాగే కోవులకుంట కట్ట తెగిపోయి రైతులకు దారి లేకుండా పోయిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి రైతు సంఘం, యాదవ,శాలివాహన, మున్నూరు కాపు సంఘ సభ్యులు తీసుకెళ్లగా వెంటనే ఇరిగేషన్ శాఖ డిఈ భాస్కర్ తో చరవాణిలో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. అధికారులు అత్యవసర సమయాలలో ప్రజలకు అండగా నిలిచి తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**- బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్**

**సూర్య, వేములవాడ**

విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుతోందని, చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా ఇప్పటికీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని అన్నారు. అగ్రహారం డిగ్రీ కాలేజీ విద్యార్థులు రోడ్డుపై ధర్నాలు చేయాల్సిన స్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. 600-800 మంది విద్యార్థులకు మాత్రమే వసతులు కలిగిన కాలేజీలో జేఎన్టీయూ విద్యార్థులను రెండు



సంవత్సరాల ఒప్పందం పేరుతో మూడు సంవత్సరాలు నెట్టేస్తూ, వారికి కేటాయించిన భూమిలో ఇప్పటికీ భవన నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికీ విద్యార్థుల సమస్యపై స్పందించకపోవడం శోచనీయమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేసి, వెంటనే జేఎన్టీయూ విద్యార్థులకు భవనం నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రేగుల రాజకుమార్ మాట్లాడుతూ విద్య, వైద్యంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రద్ధ ఉంటే ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల భవిష్యత్తు దిశగా నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిందని సూచించారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి హనుమాన్లు, బిల్లా కృష్ణారి, సిర్రం రవి, కటకం శ్రీనివాస్, వివేక్ రెడ్డి, అన్నం నరసయ్య, మైలారం శ్రీనివాస్, నామాల శేఖర్, సగ్గు రాహుల్, వావిలాల నరసయ్య, గుడిసె మనోజ్, నేరెళ్ల సాయి, గుంటి కనకయ్య, జవ్వాజి రాజ శేఖర్, డాక్టర్ వెంకన్న, కీసర యశ్వంత్, మామిండ్ల లక్ష్మీరాజ్యం, హరీష్ గౌడ్, తడక రాజు, ముధం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రామడుగులో "బీజేపీ సేవా పక్షం".

**- బిజెపి మండల ఇన్చార్జి జాడి బాల్ రెడ్డి**

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ సేవా పక్షం మండల కన్వీనర్ పోచంపెల్లి నరేష్ ఆధ్వర్యంలో "సేవా పక్షం" మండల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల ఇంచార్జి జాడి బాల్ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈ నెల 17న ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా పక్షం రోజులు సేవా కార్యక్రమలు గాంధీ జయంతి వరకు నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి బూత్ లో జాతీయ జెండా ఎగురవేస్తామని తెలిపారు. మండల కేంద్రంలో బ్లడ్ డోనేషన్ క్యాంప్ శక్తి కేంద్రం ఇంచార్జి పరిధిలో స్వచ్ భారత్ జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ వంటి కార్యక్రమలు నిర్వహిస్తామని తెలిపారు. దీన్ దయల్ జయంతిన ప్రతి బూత్లో ఐదు మొక్కలు నాటాలని తెలిపారు. అక్టోబర్ రెండవ తేదీన లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ప్రతి బూత్ లో నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు వేముండ్ల కుమార్, కళ్లెం శివ, జాతరగొండ ఐలయ్య, మండల కార్యదర్శిలు గుంట అశోక్, కడారి స్వామి, దళిత మోర్చా మండల అధ్యక్షుడు సంటి జితేందర్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల రాజు, మండల ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి మాడిశెట్టి అనిల్, సీనియర్ నాయకులు కట్ట రవీందర్, బద్దం లక్ష్మారెడ్డి, షేవెళ్ల అక్షయ్, బూత్ కమిటీ అధ్యక్షులు దయ్యాల వీరమల్లు, దైవల తిరుపతి గౌడ్, ఉత్తేమ్ కనుకరాజు, బుర్ర శ్రీధర్, ఎగుర్ల ఎల్లయ్య, మడికంటి శేఖర్, మంద రాజశేఖర్, వెంకట్ రెడ్డి, పురంశెట్టి మల్లేశం, వడ్లూరి రాజేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## షిరిడీలో ఆధ్యాత్మిక స్వచ్ఛంద సేవా కార్యక్రమం

**- నిరుపేదలకు నిత్యవసర సరుకులు యాచకులకు దుప్పట్ల పంపిణీ**

**02 సూర్య ఎలిగేడు**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహారాష్ట్ర లోని షిరిడీలో గత నాలుగు రోజుల నుంచి ఆధ్యాత్మికవేత్త శిరిడి సాయిబాబా భజన మండలి గౌరవ అధ్యక్షులు నలుమాచు చంద్రశేఖర్ - రాణి ల ఆధ్వర్యంలో ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన భక్తులు పలు ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని భజన, నిరుపేదలకు నిత్యవసరాలు సరుకులు యాచకుల దుప్పట్లు పంపిణి చేసి వారి ఉదారతాను చాటుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ గత నాలుగు ఏళ్ల నుండి సెప్టెంబర్ లో ప్రతి యేటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సాయినాధుని ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని సాయినాధుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కేశెట్టి లక్ష్మణ్ కుమార్, కట్కూరు చంద్రశేఖర్, జవ్వాజి వెంకన్న, తాటిపల్లి సతీష్ బాబు, జయశ్రీ, మల్లీశ్వరి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య కరీంనగర్**



కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1987-88 పదవ తరగతి బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమముకు ఆ బ్యాచ్కు చెందిన ఉపాధ్యాయులు వెంకటయ్య, తిరుపతి రావు, హన్మాంతారావు, పర్శరాములు, రామరాజులు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి విద్యార్థులను పలుకరిస్తూ పాత 38 వసంతాలా అనంతరం తమను గుర్తిస్తూ ఈలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గర్వాంగా వుంది అన్నారు. ఈ కార్యక్రమములో అప్పటి పాఠశాల విద్యార్థులు పిల్లి మహేష్, పెద్ది రమేష్, వరగంధీ రవి, బోనాల తిరుమల్, శ్రీనివాస్, ఆరిఫ్, రాజు, శంకర్, పర్శరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. తోటి విద్యార్థి గాజుల తిరుపతి, రామకృష్ణ పాడిన పాటలు అలరించాయి.

## రాయికల్ శివాలయం లో చోరీ

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని శివాలయంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోకి చొరబడి చోరికి పాల్పడినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వారి వివరాల ప్రకారం శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోకి ప్రవేశించి, ఆలయం లోని సి సి కెమెరాలు ధ్వంసం చేసి, హుండీ నీ పగుల గొట్టి, నగదు ఎత్తుకెళ్లినట్లు వారు తెలిపారు. కాగా నిందితుడి ఫోటోలు సి సి కెమెరాలలో రికార్డ్ అయ్యాయి. కాగా సంఘటన స్థలాన్ని స్థానిక ఎస్సై సుధీర్ రావు పరిశీలించి, సీసి ఫుటెజ్ ఆధారంగా కేసు నమోదు చేసుకొని నిందితున్ని పట్టుకున్నట్లు సమాచారం.

## శివ పల్లి, దూళి కట్ట గ్రామాల్లో యూరియా పంపిణి

**సూర్య ఎలిగేడు**



మండలం లోని శివపల్లిలో 340 బస్తాలు, దూళికట్టలో 340 బస్తాల యూరియాను ఆయా గ్రామాల రైతులకు ఎలాంటి ఇబ్బందులు తేలేత్తకుండా పంపిణీ చేశామని మండల వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు. వీటితో పాటు 250 బాటిల్ల నానో యూరియా ప్లస్ ని రైతులకు అందించి వాటి సస్య రక్షణ చర్యలగూర్చి వివరించారు. నానో యూరియా ప్లస్ వాడడం వల్ల సుడిదోమ, అగ్గి తెగులు ఆశించకుండా అధిక దిగుబడి అచ్చే అవకాశం ఉందన్నారు . ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈ వో లు కేశెట్టి విక్రమ్, గడ్డం రవీందర్ రెడ్డి, ఏఈవోలు గణేష్, సురేష్, శరణ్య పంచాయతీ కార్యదర్శులు ఆరెపల్లి పున్నమయ్య, శ్రావణ్ కుమార్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## అనాథ వృద్ధుడు..అంత్యక్రియలు నిర్వహించిన ఇందూరు యువత స్వచ్ఛంద సేవాసంస్థ

**సూర్య ఇందూర్**



మానవత్వమా నీవేక్కడ ఈ ప్రశ్నకు సమాధానం వెత్తుకునే పరిస్థితి ఉంది. ఐనావాళ్ళు వద్దనుకున్నారో ఏమె.. వదిలేసి వెళ్లిపోయారు. అంత్యక్రియలకు నోచుకోక కొన్ని రోజులుగా ఆ శవం అలా ఉండిపోయింది. పురుగులు చీమలు పట్టి కుళ్ళిపోయింది. ప్రాణం వదిలే ఆ క్షణం ఆ వృద్ధుడు ఎంతటి నరకయాతన పడ్డాడో ఏమె పాపం. చనిపోయాక కూడా ఎవరు చూడక ఐనా వారు ఎవరు దగ్గర లేక ప్రాణం వదిలేసాడు. పాపంఎవరు లేక ఎవరు రాకపోవటంతో ఇందల్వాయి ఎస్.ఐ ఆ అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించమని ఆదివారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థను కోరగా సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలను నిర్వహించినట్లు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయి బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జయదేవ్ వ్యాస్, నరేష్ రెడ్డి ఇందల్వాయి పోలీస్ సిబ్బంది ఉమేష్ పాల్గొన్నారు.

## బీర్కూరు సహకార సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఇంగురాములు

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండలం సహకార సంఘం నూతన అధ్యక్షునిగా ఇంగురాములు ఎన్నికైనట్లు డీసీఓ తెలిపారు. గతంలో అధ్యక్షునిగా చేసినటువంటి కొల్లి గాంధీ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయడంతో ఇన్చార్జి అధ్యక్షుడిగా రాధాకృష్ణ ను కొనసాగించారు. ఇన్చార్జి అధ్యక్షుడుగా కొనసాగినటువంటి రాధాకృష్ణ సహకార సంఘంలో ఒక్క లక్ష 30 వేల రూపాయలు బాకీ తీర్చకపోవడంతో నోటీసులు జారీ చేసిన స్పందించకపోవడంతో డిసిఒ ఆయనను తొలగించి నూతన అధ్యక్షునిగా ఇంగు రాములు ఎన్నికైనట్టు ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికైన అధ్యక్షుడు స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి రుణపడి ఉంటానని, రైతుల పట్ల ఏ ఇబ్బందులు తలెత్తకుండా వ్యవహరిస్తానని ఆయన తెలియజేశారు.

## పింఛన్ల పెంపు కోసం ఈనెల 15న ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కంతి పద్మారావు**

**సూర్యఎల్లారెడ్డి**

దళిత జాతి ముద్దుబిడ్డ, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల 15వ తేదీన పింఛన్ల పెంపు కొరకు తలపెట్టిన ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు పిలుపునిచ్చారు. ఆదివారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఆ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా ఇంతవరకు పింఛన్లు పెంచలేదని, ప్రస్తుతం ఉన్న రూ. 2,000 పింఛన్ను రూ. 4,000 చేస్తామని, వికలాంగులకు, దివ్యాంగులకు, వితంతువులకు రూ. 3,000 నుంచి రూ. 6,000 పెంచుతామని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. పింఛన్ల పెంపు కోసం ప్రతి గ్రామం నుంచి ముసలివారు, వితంతువులు, దివ్యాంగులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రామగుల్ల శివ నంద మాదిగ, మానయ్య మాదిగ, సాయిలు, పోచవ్వ, అశోక్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్ గౌడ యువజన సంఘం కార్యవర్గం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామ గౌడ యువజన సంఘ కార్యవర్గం ఆదివారం ఏర్పాటయిందని గౌడ సంఘ నాయకులు ఢిల్లీ రమేష్, నగునూరి అనిల్ తెలిపారు. అధ్యక్షుడిగా పంజాల గణేష్, ఉపాధ్యక్షుడిగా మోడెమ్ శివ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గా పంజాల అరవింద్, కోశాధికారిగా పంజాల శివ కుమార్ ఎన్నికయ్యారని వారు అన్నారు.

# నాగుల సత్యంగౌడ్ కు జాతీయ స్థాయి పురస్కారం ప్రధానం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు నాగుల సత్యం గౌడ్ కు తెలుగు ఇండియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ జాతీయ సంస్థలు జాతీయ స్థాయి పురస్కారం లభించింది. హుస్నాబాద్ లో ఆదివారం జరిగిన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం 2025లో సత్యం గౌడ్ సంస్థ అధిపతులు పురస్కారం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన సామాజిక, ఆధ్యాత్మిక సేవలు, రచనలు, మానవత విలువలు పెంపొందించే దిశగా బోధనలు, సెమినార్లు ఇస్తుండడం పట్ల వారికి జాతీయ స్థాయి పురస్కారం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంధాలయ చైర్మన్ లింగమూర్తి, బ్రహ్మశ్రీ డాక్టర్ కాళీ జగన్నాథం, చేల్లేటి కృష్ణమాచార్యులు, జగన్నాథం, మాజీ కౌన్సిలర్ జ్యోతి, కడెం లింగయ్య, విశ్వ కళ విరాట్ బ్రహ్మశ్రీ వంగల శాంతి కృష్ణ, ఆచార్యులు, కళ రత్న, బ్రహ్మశ్రీ పోలోజ్ రాజ్



కుమార్, పాడిశెట్టి విష్ణువర్ధనాచార్యులు, గురూజీ వీరధర్మరాజు స్వామి, చింతగుట్ట పీఠాధిపతి పాడిశెట్టి విష్ణువర్ధన్ ఆచార్యులు శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# విలాసాగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ దయ్యాల కొమురయ్య

**సూర్య బోయినపల్లి**



మండలంలోని విలాసాగర్ గ్రామ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయకమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శ్రీ వేంకటేశ్వర స్వామి మొట్ట మొదటి ఆలయ చైర్మన్గా దయ్యాల కొమురయ్య, ఆలయ వైస్ చైర్మెన్గా ఏనుగుల ప్రశాంత్ కుమార్, సుంక పాక విక్రమ్ బాబు,ప్రధాన కార్యదర్శిగా గోట్ల భూమయ్య, గోనెపెల్లి శేఖర్ గౌడ్,బూర నరహరి, కోశాధికారిగా బొంతల సుధీర్,సంయుక్త కార్యదర్శిగా దోమకొండ కిరణ్, పైండ్ల చందులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి లువురు అభినందనలు తెలిపారు.

# ఎస్టేట్ హెచ్ఓడి లక్ష్మిపతి గౌడ్ కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి బిసి అండ్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్పొరేట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కార్పొరేట్ ఎస్టేట్స్ హెచ్ఓడిగా బాధ్యతలు చేపట్టిన తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము అందచేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అమీరిశెట్టి నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ నల్లపూరి రమేష్, డీజీఎం, కార్పొరేట్ లైసన్ ఆఫీసర్ వేముల మురళి, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ గోలి వెంకటేశ్వర్లు, డిజిఎం ఆర్ఎన్ డి , కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ సతీష్, ఎడవల్లి యాదగిరి, వేణు,సుధీర్, సుధాకర్, ఆర్.కేశవరావు, హరి ప్రసాద్, సునీల్, రవికుమార్, రాజేందర్, చారి, ఉమామహేశ్వర్, వినయ్ కుమార్, బి.నాగరాజు, విజయ చందర్, సిహెచ్.వెంకటరమణ, వెంకటేశ్వర్లు, బీసీ అధికారులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా నరేందర్

**సూర్య, రాయికల్**



ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుల సంఘం సమావేశం రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం 2025-27 నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి ఎన్నికల్లో అధ్యక్షులుగా గజ్జెల నరేందం (జడ్పిహెచ్ఎ స్) రామాజీపేట,ప్రధాన కార్యదర్శిగా దండే రాజశేఖర్(జడ్పిహెచ్ఎస్)శకల్ల, రాష్ట్ర,జిల్లా కార్యవర్గ సభ్యులుగా లక్ష్మీబాయి,కే.ప్రభాకర్,ఎం. డి. అశ్వక్ హుస్సేన్,కి,ఎస్. రాఘవేందర్,ఎస్..సదాశివ్,వై. మధుసూదన్ రెడ్డి,ఆర్.రవీందర్ రెడ్డి, పీ.ప్రకాష్, చంద్రమోహన్ రెడ్డి,నందయ్య, బి.ప్రభాకర్,రాధా రాణి, మల్లయ్య, ఐలయ్య,శంకరయ్య లు నియమకం అయ్యారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ప్రధానోపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించలేదని, వెంటనే సర్వీస్ రూల్స్ ఫ్రేమ్ చేసి ఉపవిద్యాధికారి, డైట్ లెక్చరర్ తదితర పోస్టులలో ప్రధానోపాధ్యాయులకు అవకాశం కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని, ప్రధానోపాధ్యాయులకు వేసవి సెలవులలో బదిలీలు నిర్వహించాలనీ పలు తీర్మానాలు చేసినట్లు సంఘ నాయకులు తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.

**సూర్య ఎలిగేడు**

డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సమగ్ర శిక్ష హైదరాబాద్, జిల్లా విద్యాశాఖ అధికారి పెద్దపల్లి ఆదేశాల మేరకు 15న సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్ పూర్ మండల స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జే. సత్యనారాయణ .కే . వెంకటేశ్వర్లు , కే. ప్రణయ్, బి. చంద్ర శేఖర్ , సిహెచ్. బాబు,బి. బాలకృష్ణ, ఎం యుగంధర్, హెచ్ఎం. పి. వెంకటేశ్వర్ రెడ్డి,. జి. శ్రీవాణి, ఏ. అనిత, బి. లావణ్య, పి. సుధాకర్కే.స్వప్నలకు సన్మాన కార్యక్రమం మధ్యాహ్నం 2.30 గంటలకు ఉంటుందన్నారు .

# పెద్ద పాపయ్యపల్లి రజక సంఘం కార్యవర్గం ఏర్పాటు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లి గ్రామ రజక సంఘం కార్యవర్గం ఆదివారం ఏర్పాటు అయిందని రజక సంఘం జిల్లా నాయకులు కొలిపాక సారయ్య తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా ఉప్పు రాజయ్య, గౌరవ సలహాదారుగా కొలిపాక మొగిళి, అధ్యక్షులుగా ముప్పు కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా కొలిపాక ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా కే. లింగయ్య, సహాయ కార్యదర్శిగా అరవింద్, కోశాధికారిగా రాజయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సాయిరాం, ప్రచార కార్యదర్శిగా అనిల్ ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

# కరీంనగర్లో జిల్లాస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలు ప్రారంభం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వివిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి జిల్లాస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగించి ప్రతిభను వెలికితీయడంలో సహాయపడతాయని, తల్లిదండ్రులు పిల్లలను ఇష్టమైన క్రీడల్లో శిక్షణ పొందేలా ప్రోత్సహించాలని సూచించారు.జిల్లా అధ్యక్షుడు గట్టు అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, 5 నుండి 14 ఏళ్ల వయసు విభాగాల వారీగా రెండు రోజులపాటు పోటీలు జరుగుతాయని, ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఏ.విజయభాస్కర్, ఉపాధ్యక్షులు వీరన్న, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# బాల్యమిత్రుల సహాయం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన నల్లాల మల్లారెడ్డి ఇటీవల మరణించారు. వారి ప్రథమ పుత్రుడు కోమల్ రెడ్డి బాల్యమిత్రులు ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు. అనంతరం 21,000 రూపాయలు అందజేసి వారి సేవా గుణాన్ని చాటుకున్నారు.

# ఘనంగా యాష్ ముఫారే జన్మదిన వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యాష్ ముఫారే 53 వ జన్మదిన వేడుకలు ఫౌండర్స్ ఘనంగా నిర్వహించారు. ముందుగా యాష్ జన్మదినం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం స్ఫూర్తి మానసిక వికలాంగుల సంక్షేమ గృహంలో జన్మదిన కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి మానసిక వికలాంగులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఫౌండర్స్ మాట్లాడుతూ..ఐటి కంపెనీతో ప్రపంచనికి ఇంటర్నెట్ యాప్ ల ద్వారా నూతన టెక్నాలజీ అందించడమే ధ్యేయంగా అమెరికా ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్,అష్ ముపారే కృషి చేస్తున్నారని, యాష్ ముపారే అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనకు కృషి చేస్తామని ఫౌండర్స్ కొనియాడారు.ఈ జన్మదిన వేడుకలలో జిల్లా కేంద్రంలోని ఫౌండర్స్ తో పాటు వివిధ గ్రామాల ఫౌండర్స్ పాల్గొన్నారు.

# బీజేపీ నేత రేగుల శ్రీకాంత్ సహకారం

## - 98 చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళకు ఆర్థికసాయం

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్ కు చెందిన శ్రీరామోజు నిఖిత భర్త గత కొద్ది నెలల క్రితం అనారోగ్యం బారినపడి మృతి చెందాడు. దీంతో నిఖిత పెద్ద దిక్కును కోల్పోయి, కుమారుడిని పోషించుకుంటూ అద్దె ఇంట్లో కష్టతరమైన జీవనం సాగిస్తుంది. కష్టాల్లో ఉన్న కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని నిఖిత స్థానిక బీజేపీ నేత రేగుల శ్రీకాంత్ ను ఆశ్రయించింది. ఇట్టి విషయాన్నీ రేగుల శ్రీకాంత్ '98 చారిటబుల్ ట్రస్ట్' దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన ట్రస్ట్ వారు రేగుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో శ్రీరామోజు నిఖితకు 10, 000 రూపాయల చెక్కును ఆర్థిక సాయం అందజేశారు. మానవతా దృక్పథంతో ఆదుకున్న 98 చారిటబుల్ ట్రస్ట్ కు, స్థానిక బీజేపీ నాయకులు రేగుల శ్రీకాంత్ కు శ్రీరామోజు నిఖిత ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు హింగే శివమ్, కోశాధికారి సుమన్, ముఖ్య సలహాదారు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట మండల హిందూ వాహిని నూతన కమిటీ అధ్యక్షులు గా ఉప్పల అమరేందర్

**సూర్య,ఇల్లంతకుంట**



మండల కేంద్రంలో యువజన సంఘాల అధ్యక్షుడు ఉప్పల అమరేందర్ ఎన్నికయ్యారు. ఆదివారం యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో హిందూ వాహిని నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో మండల కేంద్రానికి చెందిన నాగసముద్రాల బాలకృష్ణ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.వారితో పాటు గౌరవాధ్యక్షులుగా మామిడి సంజీవ్, కూనబోయిన బాలరాజు, కోహెడ భాస్కర్, కొండ్ల వెంకట్ రెడ్డి ఎన్నుకోబడ్డారు. కమిటీ సభ్యులుగా అన్ని యువజన సంఘాల సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంలో కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ మాట్లాడుతూ, గత 28 సంవత్సరాలుగా ఐక్యతతో అందరి ఏకాభిప్రాయంతో ఎన్నికలకు సహకరిస్తున్న గ్రామంలో అన్ని యువజన సంఘాల సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా గ్రామస్థులు, యువజన సంఘాల సహాయ సహకారాలతో రాబోయే దేవి నవ రాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయి అని, గ్రామస్తులు సహకరించగలరని పేర్కొన్నారు.

# బాధితుల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్

**సూర్య కోనరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావు పేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన అలువాల దేవయ్య, పల్లి పెద్ద భూమయ్య, బోయినిపల్లి మధుసూధన్ రావు, కుంటేల్లి రామస్వామి, ఎరవెల్లి అమూల్యలు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అయన వెంట మార్కెట్ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా,మార్కెట్ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి, మాజీ జడ్పీటీసీ గొట్టే రుక్మిణి, నాయకులు నాలుక సత్యం, కచ్చుకాయల బాలరాజ్, భాస్కర్, బుర్ర రమేష్ గౌడ్, బొడ్డు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేతకు విశ్వకర్మ జాతీయ పురస్కార అవార్డు

**సూర్య మేడిపల్లి**

శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన విశ్వ పరిషత్, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ వరల్డ్ రికార్డ్ సంయుక్త నిర్వహణలో విశ్వకర్మ జాతీయ పురస్కార్ అవార్డును జిట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్కు ఆదివారం రోజు హుస్నాబాద్ లో నిర్వహించిన సదస్సులో సిద్దిపేట గ్రంథాలయం సిద్దిపేట్ గ్రంథాలయం చైర్మన్ కేడం లింగమూర్తి, అక్కనపల్లి భాస్కరాచారి, విష్ణువర్ధన్, అద్దంకి నాగరాజు, రాజకుమార్ చారి, లా చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉమ్మడి రవి, యువ నాయకుడు బొమ్మన ప్రశాంత్, బాజీ గణేష్లు పాల్గొన్నారు.

